శ్రీవారి దయతో సమృద్ధిగా వర్షాలు కురవాలి

- టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి

విశాలాంధ్ర - తిరుమల : ప్రపంచ మానవాళి సంక్షేమం కోసం కారీరిష్టి-వరుణ జపం- పర్జన్యశాంతి హోమం నిర్వహించామని, శ్రీవారి దయతో సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థించినట్లు టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర్ రెడ్డి తెలిపారు. తిరుమల ధర్మగిరి వేద పాఠశాలలో ఐదు రోజుల పాటు జరిగిన యాగాలు శనివారం మహా పూర్ణాహుతితో ముగిశాయి. ఈ కార్యక్రమంలో ఈవో ఎవి.ధర్మారెడ్డితో కలిసి టీటీడీ ఛైర్మన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మీడియాతో మాట్లాడుతూ వరుణదేవుని ఆశీస్సులు కోరుతూ 32 మంది ఋత్వికులు ధర్మగిరిలో ఎంతో నిష్టగా, అత్యంత అంకితభావంతో యాగాలు నిర్వహించారని తెలిపారు. అనంతరం ధర్మగిరి వేద పాఠశాల ప్రిన్సిపాల్ కె.ఎస్.ఎస్. అవధాని కారీరిష్టి-వరుణజప-పర్జన్యశాంతి మంత్రా లను పఠించి అందరితో పలికించారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ ప్రధానార్చకుల్లో ఒకరైన వేణుగోపాల దీక్షితులు, వైఖానస ఆగమసలహాదారు మోహన రంగాచార్యులు, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ శ్రీదేవి, విజీఓలు బాలిరెడ్డి, గిరిధర్ రావు, ధర్మగిరి వేద పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీవారి పవిత్రోత్సవాలకు అంకురార్పణ

- నేటి నుండి ప్రారంభం

విశాలాంధ్ర - తిరుమల : శ్రీవారి ఆలయంలో పవిత్రోత్సవాలకు శనివారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణం జరిగింది. ముందుగా సాయంత్రం సేనాధిపతివారిని ఆలయ మాడవీధుల మీదుగా ఊరేగింపుగా వసంతమండపానికి వేంచేపు చేశారు. అనంతరం మృత్సంగ్రహణం, ఆస్థానం నిర్వహించారు. ఆ తరువాత ఆలయంలోని పవిత్ర మండపంలో అంకురార్పణ వైదిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి పాల్గొన్నారు. శ్రీవారి ఆలయంలో ఆగస్టు 27 నుంచి 29వ తేదీ వరకు పవిత్రోత్సవాలు జరుగనున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఉదయం శ్రీవారి మూలవిరాట్ ఎదుట ఆచార్య ఋత్విక్‌వరణం నిర్వహించారు. భగవంతుని ఆజ్ఞ మేరకు అర్చకులకు బాధ్యతలు కేటాయించారు. అంకురార్పణ కారణంగా శనివారం సాయంత్రం సహస్రదీపాలంకార సేవను టీటీడీ రద్దు చేసింది. ఏడాది పొడవునా ఆలయంలో జరిగే అర్చనలు, ఉత్సవాల్లో యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ తెలియక కొన్ని దోషాలు జరుగుతుంటాయి. వీటివల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా ఆగమశాస్త్రం ప్రకారం పవిత్రోత్సవాలు నిర్వహిస్తారు. పవిత్రోత్సవాలు తిరుమలలో 15-16 శతాబ్దాల వరకు జరిగినట్టు ఆధారాలున్నాయి. 1962వ సంవత్సరం నుంచి దేవస్థానం ఈ ఉత్సవాలను పునరుద్ధరించింది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీ చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ శ్రీహరి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్విమ్స్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆర్‌వికుమార్ బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ నూతన డైరెక్టర్ గా డాక్టర్ ఆర్.వి.కుమార్ శనివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఇన్చార్జ్ డైరెక్టరుగా వ్యవహరిస్తున్న టిటిడి జేఈఓ సదాభార్గవి డాక్టర్ ఆర్.వి. కుమార్‌కి బాధ్యతలు అప్పగించారు. గతంలో స్విమ్స్ డైరెక్టర్, వైస్ ఛాన్సలర్ ఉన్న డాక్టర్ భూమా వెంగమ్మ పదవీ కాలం జూన్ 30, 2023కు ముగియడంతో ఆ స్థానంలో టిటిడి జేఈఓ సదాభార్గవిని టిటిడి నియమించింది. తాజాగా డాక్టర్ ఆర్.వి.కుమార్ పూర్తి బాధ్యతలతో స్విమ్స్ డైరెక్టర్ గా నియమిస్తూ టిటిడి ఉత్తర్వులు జారీ చేసింది. ఆ మేరకు డాక్టర్ ఆర్.వి.కుమార్ శనివారం సాయంత్రం స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. డాక్టర్ ఆర్.వి.కుమార్ నిమ్స్, హైదరాబాదులో సిటి సర్జరీ విభాగాధిపతిగా పనిచేస్తూ టిటిడి ఉత్తర్వులతో స్విమ్స్ కి నూతన డైరెక్టర్ కం వైస్ ఛాన్సలర్ గా పూర్తి స్థాయి బాధ్యతలు స్వీకరించారు.

రవీంద్రకుమార్ నాయక్ ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడంపై సంబరాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా దేవరకొండ భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యే అభ్యర్థిగా

రవీంద్ర కుమార్ నాయక్ ను మరోసారి ప్రకటించడంపై శ్రీకాళహస్తి పట్టణం బీపీ అగ్రహారం, పానగల్ లో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్మన్ యల్లంపాటి కోటేశ్వర బాబు ఆధ్వర్యంలో ఆయన అభిమానులు శనివారం సంబరాలు చేసుకున్నారు. రవీంద్రకుమార్ నాయక్ శాసనసభ్యులుగా పోటీ చేయడం ఇది నాలుగవ సారి అని వారు ఈ సందర్భంగా తెలిపారు. రవీంద్రకుమార్ నాయక్ ప్రస్తుతం దేవరకొండ శాసనసభ్యులుగా ఉన్నారన్నారు. ఈయన మరోసారి విజయం సాధించి మంత్రి పదవి సాధించాలని వారు ఆకాంక్షించారు. సంబరాల్లో భాగంగా వీరు బాణసంచాలు పేల్చడంతో పాటు మిఠాయిలు పంచుకున్నారు. రవీంద్రకుమార్ నాయక్ మంత్రి అయితే శ్రీకాళహస్తీశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేస్తామని ఈ సందర్భంగా ఆయన అభిమానులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఏపీ డిప్యూటీ ఛైర్మన్ యల్లంపాటి కోటేశ్వరబాబు, పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ వేణుగోపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శంకర్, సుజాత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ తనిఖీలు

విశాలాంధ్ర -నారాయణవనం: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ డిఎమ్ ఏచ్ ఓ శ్రీహరి

శనివారం తనిఖీలు చేశారు. గురువారం ఓ విఆర్ ఏ నకిలీ పట్టాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సబ్ సెంటర్ ఆక్రమించుకున్నారు. ఇవి తెలిసే మండల ప్రాథమిక ఆరోగ్య శాఖ డాక్టర్ దర్శిత్ సబ్ సెంటర్ ని పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదికలు పంపారు. డీఎంహెచ్‌ఓ శ్రీహరి శనివారం సబ్ సెంటర్ స్థలాన్ని పరిశీలించి ఆక్రమించుకోవాలని ప్రయత్నించిన వారిపై చర్యలు తీసుకుంటామని డాక్టర్ దర్శిత్ రాజ్ పి ఏచ్ సి. పి హెచ్ ఓ శ్రీనివాసులు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర -రామచంద్రాపురం : మండలంలోని కమ్మకండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ లో గిడుగు కృష్ణ మూర్తి జయంతి వార్షికోత్సవాలుల్లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు తెలుగు భాష విశిష్టత గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వాగ్దేవి పాల్గొన్నారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాష తేనె కన్నా తీయనైనదని అలాంటి మధురమైన తెలుగు భాషను విశ్వ వ్యాప్తం చేయాలన్నారు ప్రతి విద్యార్థి తెలుగు భాష పై ప్రాధాన్యత చూపి పట్టు సాధించాలన్నారు రాష్ట్ర భాషోపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షుడు ఉమామహేశ్వర్ మాట్లాడుతూ పరభాషా వ్యామోహంలో పడి తెలుగు భాషను విస్మరించి రాదని ప్రతి విద్యార్థి మాతృభాషపై మమకారం పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు అనంతరం వ్యాసరచన పోటీలు పాల్గొన్న గెలుపొందిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు వాగ్దేవి అభినందించారు ఈనెల 29 వ తేదీన బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో తెలుగు భాషోపాధ్యాయులు విశ్వనాథం, సుబ్రహ్మణ్యం విద్యార్థులు పాల్గొన్నారు.

టీటీడీ ఛైర్మన్ నూతన కార్యాలయంలో పూజ

విశాలాంధ్ర- తిరుమల కల్చరల్: తిరుమలలోని పద్మావతి విశ్రాంతి గృహం సమీపంలో గల నూతన కార్యాలయంలో శనివారం నిర్వహించిన పూజా కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యాలయంలో ఆశీనులయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఎవి.ధర్మారెడ్డి, సివిఎస్వో నరసింహ కిషోర్ ఇతర అధికారులు పాల్గొన్నారు..

మూడు తరాల మనిషి భూమన్ నేడు పుస్తక ఆవిష్కరణ సభ

విశాలాంధ్ర - తిరుపతి : నంద లూరు దగ్గర ఈ దరపల్లె భూమన్ పుట్టిన ఊరు. జయరామిరెడ్డి లక్ష్మమ్మ దంపతుల సంతానంలో మూడో బిడ్డ, తండ్రి ఉద్యోగరీత్యా తిరుపతిలో స్థిరపడినందన భూమన్ తిరుపతిలో విద్యాభ్యాసం పూర్తిచేసి అధ్యాపకవృత్తిలో సంఘాల్లో క్రియాశీలకం ఎమర్జెన్సీ కాలంలో ఆర్పే గడిపారు. రాయలసీమ నీటి వనరుల కోసం జైలు జీవితం జరిగిన పాదయాత్రలో ఎం. వి. రమగా రెడ్డి, వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి తదితులతో కలసి పాల్గొన్నారు. ప్రస్తుత 50 ఏళ్ళగా భూమన్ తెలుగు నేల మీద వేలాది సభల్లో పాతని ప్రజాచైతన్యం రేకెత్తించారు. భూమన్ అరుదైన మేధావి . చదవంగా, రచయితగా, అధ్యయన శక్తిగా, సామాజిక వేత్తగా, ప్రకృతి ప్రేమికులుగా భూమన్ ఈ తరానికి స్ఫూర్తి ప్రదాత. రేపటిస్ లో పాల్గొనాలని కోరారు.

సీఎం పర్యటన నేపథ్యంలో ముందస్తు భద్రత ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి : ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఈనెల 28న విద్యా దీవెన రాష్ట్ర స్థాయి కార్యక్రమాన్ని చిత్తూరు జిల్లా నగరి నుండి ప్రారంభించనున్న నేపథ్యంలో ఆయన అదే రోజు ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి 9.45 గంటలకు చేరుకుని అక్కడి నుండి 9.55 గంటలకు హెలికాప్టర్లో చిత్తూరు జిల్లాకు బయలుదేరి వెళ్లి అక్కడ వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరిగి మధ్యాహ్నం 1.45 గంటలకు రేణిగుంట విమానాశ్రయం వద్దకు చేరుకొని 1.55 గంటలకు గన్నవరం తిరుగు ప్రయాణం కానున్నారు. ఈ నేపథ్యంలో వారి భద్రతలో భాగంగా సంబంధిత అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై తిరుపతి జిల్లా కలెక్టర్ కె .వెంకటరమణారెడ్డి, ఎస్పీ పరమేశ్వర రెడ్డి తో కలిసి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులెన్స్, సేఫ్ రూమ్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఎస్పి మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని, లైన్ అప్ వంటి తదితర అంశాలపై పోలీసులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి రామారావు, ఎయిర్ పోర్టు సిఎస్‌ఓ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ కమాండెంట్ కున్వర్ బహదూర్, ఏఎస్పీ కులశేఖర్, డిఎస్పీలు గిరిధర్ రవీందర్ రెడ్డి డిఎంహెచ్ ఓ శ్రీహరి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, జిల్లా రవాణా అధికారి సీతారామి రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ ఉదయ సంతోష్, ఫుడ్ ఇన్స్పెక్టర్ జగదీష్ పాల్గొన్నారు.

18 శ్రీనివాససేతు ప్రారంభం: టీటీడీ ఛైర్మన్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరం తిరుపతి నగరంలో చేపట్టిన ప్రతిష్టాత్మక శ్రీనివాస సేతు అన్ని పనులను పూర్తి చేసుకొని సెప్టెంబర్ 18న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుందని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద జరుగుతున్న శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా మిగిలిన మూడు గెడ్డెర్లను అమర్చే ప్రక్రియకు టీటీడీ చైర్మెన్ భూమన కరుణాకర రెడ్డి, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత శనివారం పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీటీడి చైర్మన్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా తిరుపతిలో నిర్మిస్తున్న శ్రీనివాస సేతు పనుల్లో భాగంగా మూడు దశల్లో పూర్తి చేసిన శ్రీనివాససేతును ప్రజలకి ఇప్పటికే అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని, తుది దశ పనులను మరో ఇరవై రోజుల్లో పూర్తి చేసి, మొత్తం శ్రీనివాస సేతును ప్రజలకు అందిస్తామని టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ చివరగా మూడు సెగ్మెంట్లు అమర్చితే పనులు పూర్తి అవుతాయని, ఆ పనులకు నేడు పూజలు నిర్వహించి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఇప్పటికే మొదటి, రెండవ, మూడవ దశ పనులు పూర్తి అవడం, వాటిపై వాహనాలను కూడా అనుమతించడం జరిగిందన్నారు. టీటీడీ భాగస్వామ్యంతో తిరుపతి స్మార్ట్ సిటీ శ్రీనివాస సేతు పనులను పూర్తి చేస్తోందన్నారు. శ్రీనివాససేతు చివరి దశ పనులు పూర్తి చేయడంతో తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుతుందన్నారు. ఇటు నగర ప్రజలకు, అటు స్వామి దర్శనానికి వచ్చే యాత్రికులు ప్రయాణించేందుకు శ్రీనివాస సేతు ఎంతో సౌకర్యవంతంగా మారుతుందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, టీటీడీ ఎస్.ఈ నాగేశ్వరరావు, ఏఈకాం ప్రతినిధి బాలాజీ, ఆప్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, ట్రాఫిక్ డి.ఎస్.పి నరసప్ప పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర - యర్రవారిపాళ్యం : తిరుపతి జిల్లా, చంద్రగిరి నియోజక వర్గం, ఎర్రావారిపాళ్యం మండలం లో పోలీస్ స్టేషన్ ఎదురుగా ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ కార్యాలయ ప్రారంభోత్సవం ఎంఎస్ పి మండల అధ్యక్షులు పల్లెపాకు నాగరాజు మాదిగ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ కార్యా లయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వై కే విశ్వనాథ్ మాదిగ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ

కార్యక్రమానికి విశిష్ట అతిథులు తిరుపతి జిల్లా కో ఇన్‌చార్జి వెంబడి రాధాకృష్ణ మాదిగ, పులిగంట్ల గోపి మాదిగ, ఎంఎస్పి తిరుపతి జిల్లా అధ్యక్షులు తురక అమరనాథ్ వడ్డెర, ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా అధ్యక్షులు వేలూరు రాజేంద్ర మాదిగ, చిత్తూరు జిల్లా ఇన్‌చార్జి దుద్దు రామకృష్ణ మాదిగ ఈ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎంఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వైకే విశ్వనాథ్ మాదిగ మాట్లాడుతూ మందకృష్ణ పోరాటాన్ని అంతిమ పోరాటంగా ప్రయాణించాలని యువతని బలోపేతం చేస్తూ.. బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికార దిశగా ముందుకు వెళ్లేందుకు మందకృష్ణ మాదిగ ఆదేశాలను పాటించి ఎంఎస్పిని బలోపేతం చేయటానికి ముందుం టూ బీసీలో ఉన్న అనేక కులాలను కూడా ఎమ్మెస్పీ కోసం ఎదురు చూస్తున్నాయని తెలిపారు. అంతేకాకుండా కృష్ణ మాదిగ చేస్తున్న పోరా టాలను సాధించిన ఫలితాలు..వృద్ధులు, వితంతువుల పెన్షన్లు, వికలాంగుల పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, అనాథ పిల్లలకోసం పెన్షన్లు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తిరిగి సాధన గురించి వివరిస్తూ.. మరి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ కులాలకు ఎక్కడ అన్యాయం జరిగినా మందకృష్ణ మాదిగ అక్కడ ముందుండి అణగారిన వర్గాలకు న్యాయం చేస్తూ మూడు దశాబ్దాలుగా వర్గీకరణ పోరాడుతున్నారన్నారు. మాదిగ జాతిలో ఉన్న యువతకు విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో వెనక పడిపోయామని అన్ని రంగాలలో మనం డెవలప్‌మెంట్ కావాలంటే ఎస్సీ వర్గీకరణ ఒకటే మార్గమని వై కే విశ్వనాథం తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఎంఎస్‌పి నియోజకవర్గ కో కన్వీనర్ సుండుపల్లి రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎర్రావారి పాలెం మండల ఇన్‌చార్జి బోయన అంజినేయులు మాదిగ, ఎంఎస్పి ఎర్ర వారి పాలెం మండల ఉపాధ్యక్షులు కోలింగల పాపయ్య మాదిగ, మండల కార్యదర్శిలు సంగీతం నాగార్జున మాదిగ, వెంకటేష్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా నాయకులు నరేష్ వడ్డెర,రొంపిచర్ల రఘు మాదిగ, చంద్రగిరి నాయకులు ఇరపలపాటి అశోక్ మాదిగ, దారా జానకిరామ్ మాదిగ, నగిరి నియోజవర్గ ఇన్‌చార్జ్ వావిళ్ళ శివయ్య మాదిగ, ఎన్ఎస్పి వడమాల పేట ఇంచార్జి వెంకట హరిప్రసాద్ మాదిగ, తులసి రామ్ మాదిగ, వెంకటరమణ మాదిగ, వెంకటయ్య మాదిగ, ఎర్రవారి పల్లి మండల సీనియర్ నాయకులు విజయ మాదిగ, ఓబులేష్ మాదిగ, పల్లెపాక వెంకటరమణ మాదిగ, దుద్దు సిద్దయ్య మాదిగ, గల్లా సుబ్రహ్మణ్యం మాదిగ, రెడ్డప్ప మాదిగ,గిరి మాదిగ,బోయిని ధర్మరాజు మాదిగ, గార్నిమెట్ట మణి మాదిగ, సుధాకర్ మాదిగ, రామానుజుల మాదిగ, విష్ణు మాదిగ, యువ నాయకులు దినేష్, ప్రభాస్, గణేష్, హరీష్, తేజ, గెంటపార రెడ్డప్ప, బాలరాజు, పార్థసారథి, చందు, రాజు, రాజమోహన్, రమేష్, శేఖర్ మాదిగ లు పాల్గొన్నారు.

చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకుందాం

- రాష్ట్రాన్ని అభివృద్ధి పరుచుకుందాం.. - ఎన్నారై కృష్ణ

విశాలాంధ్ర - చిట్టమూరు: ఆంధ్ర రాష్ట్రం ఉమ్మడి రాజధానిగా ఉన్న సమయంలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నారా చంద్రబాబు నాయుడు అనేక అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల వద్దకు తీసుకుని వెళ్లి పక్క రాష్ట్రల ముఖ్యమంత్రిల దగ్గర శభాష్ అనిపించుకున్న ఘనత చంద్రబాబు నాయుడుది అని, ఆయనను ముఖ్యమంత్రిని చేసుకుని అభివృద్ధి సాధిస్తామని చిట్టమూరు మండలం గనంగదిబ్బ గ్రామానికి చెందిన ఎన్నారై మాలపాటి వెంకటకృష్ణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రాల ముఖ్యమంత్రిగా హైదరాబాదులో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా ఐటీ కి పెద్ద పీట వేసిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని ప్రస్తుత తెలంగాణ రాష్ట్రం మంత్రులే ఆనాడు చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి గురించి ఈ నాటికీ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా చెప్పుకోవడం చంద్రబాబు నాయుడు మేధా దృష్టికి నిదర్శనం అన్నారు. 2013లో రాష్ట్రం రెండు ముక్కలుగా విడిపోయి 2014వ సంవత్సరంలో ఎన్నికలలో విజయం సాధించిన చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆంధ్ర ప్రదేశ్ కి ఒక రాజధాని ఏర్పాటు చేసుకోవాలన్న ఉద్దేశంతో అన్ని పార్టీల అభిప్రాయాలతో అసెంబ్లీ సాక్షిగా తీర్మానం పొంది రైతుల నుండి అతి కొద్ది కాలంలోనే 33 వేల ఎకరాలు సేకరించి రాజధాని నిర్మాణం చేపట్టి అనుకున్న సమయం కంటే ముందుగానే అమరావతి నుండి పరిపాలన సాగించడం జరిగిందని అంతేకాకుండా ఏ వర్గానికి నష్టం జరగకుండా రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా గ్రామాలలో వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు,జాతీయ ప్రాజెక్టు పోలవరం పనులు వేగవంతం చేయడం,పట్టిసీమ పనులు పూర్తి చేయడం ప్రతి గ్రామంలో చీకట్లను పారదోలి ఎల్‌ఈడి బల్బులు ఏర్పాటు చేయడంతో ఎప్పటికీ ఆయన చేసిన పనులు ఆనవాళ్లు చిరస్థాయిగా నిలిచిపోయాయన్నారు. గ్రామాలలో సాగునీటికి చెరువు కట్టలు ఏర్పాటు చేసి ఎంతటి వర్షానికైనా తట్టుకోని నిలబడుతున్న అంటే ఆనాడు చంద్రబాబు నాయుడు రైతులు అభివృద్ధి ధ్యేయంగా చెరువు కట్టలు మరమ్మతులు చేయించారని ఎంతటి వర్షానికి కైనా చెరువులు నిలబడుతున్నాయని, అలా అన్ని విధాల ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకెళుతున్న తరుణంలో 2019వ సంవత్సరములో జరిగిన ఎన్నికలలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఒక వ్యక్తి మాయ మాటలు నమ్మి మోసపోయి ఓట్లు వేయడం వలన అధికారం చేపట్టింది మొదలుకొని ఈ రాష్ట్రంలో ప్రాంతాల మధ్య ప్రజల మధ్య తెలియని అభూత కల్పన మాటలు చెప్పి ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడం తప్ప రాష్ట్ర ప్రజలకు ఆయన చేసిన మేలు ఏమీ లేదని ఈ రాష్ట్రం రానున్న భావితరాలను అభివృద్ధి వైపు నడపాలి అంటే విజనరీ కలిగిన నారా చంద్రబాబు నాయుడుని 2024వ సంవత్సరం ముఖ్యమంత్రిగా చేసుకోకపోతే రాష్ట్ర ప్రజలు పూర్తిగా అంధకారంలోకి వెళతారని మరో శ్రీలంక అలా ఆంధ్ర రాష్ట్రం మారుతుందన్నారు. ఎప్పటికైనా అధికార పార్టీ వారు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మడం మానేసి ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఒక తాటిపైకి వచ్చి తెలుగుదేశం పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చేసుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు పరుగులు పెట్టిద్దామని ఎన్నారై మాలపాటి వెంకటకృష్ణ పేర్కొన్నారు.

పల్లె ప్రగతిని చూసి ఆదరించండి

- అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు
- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి పనులు
- గడప గడపకు మన ప్రభుత్వం లో చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: గడచిన నాలుగున్నరేళ్ల కాలంలో పల్లెల్లో జరిగిన ప్రగతి.. కులం, మతం, ప్రాంతం, వర్గం, పార్టీ అన్న తేడాలు లేకుండా అర్హతే ప్రామాణికంగా చంద్రగిరి నియోజక వర్గంలో ప్రతి ఒక్కరి కీ పంపిణీ చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు.. ఆపదలోనూ.. ఆనందంలోనూ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అందించిన సేవను గుర్తు పెట్టుకుని వచ్చే ఎన్నికల్లో తన బిడ్డ, తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని చంద్రగిరి ఎమ్మెల్యేగా ఆదరించి ఆశీర్వదించాలని చెవిరెడ్డి లక్ష్మీ విజ్ఞప్తి చేశారు. తిరుపతి రూరల్ మండలం పైడిపల్లిలో శనివారం చంద్రగిరి ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ గడపగడపకు ఆత్మీయ పలకరింపును నిర్వహించారు. గ్రామ శివార్లలోకి చేరుకున్న గ్రామస్తులు ముందు ఆమెను శాలువలతో సత్కరించి పూల వర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. అనంతరం గ్రామస్తులతో కలసి గ్రామ దేవతలకు పూజ చేసిన చెవిరెడ్డి లక్ష్మీ ఆ తర్వాత స్థానిక ప్రజా ప్రతినిధులను వెంటబెట్టుకుని ప్రతి గడపకు వెళ్లి తన భర్త చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును, గ్రామంలో జరిగిన అభివృద్ధి, జగనన్న ఇచ్చిన సంక్షేమ పథకాల గురించి వివరిం చారు. గ్రామంలో చేయాల్సిన అభివృద్ధి పనులపై స్థానికులను అడగి తెలుసుకున్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూపించిన చెవిరెడ్డి లక్ష్మీకి అక్కడి గ్రామస్తులు అడగకుండానే అన్నీ చేస్తున్నారు, చెవిరెడ్డి బిడ్డను తమ ఇంటి బిడ్డగా ఆదరించి వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తామని మాట ఇచ్చారు. ప్రధానంగా గ్రామంలోని పెద్దలు, మహిళలు చెవిరెడ్డి కుటుంబం పట్ల చూపించిన ఆదరణ, ఆప్యాయతలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

29న వేటూరి ప్రభాకరశాస్త్రి వర్ధంతి

విశాలాంధ్ర - తిరుపతి : వేటూరి ప్రభాకరశాస్త్రి 73వ వర్ధంతి ఈ నెల 29వ తేదీ తిరుపతిలోని శ్వేత భవనం ప్రాంగణంలో జరుగనుంది. ఈ సందర్భంగా ఉదయం 10 గంటలకు శ్వేత భవనం ఎదుట ఆయన విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటిస్తారు. ఆ తరువాత ఎస్‌వి ప్రాచ్యకళాశాలలో వేటూరి ప్రభాకరశాస్త్రి సంస్మరణ సభ నిర్వహిస్తారు. మరుగున పడిన అన్నమయ్య సాహిత్యాన్ని వేటూరి ప్రభాకరశాస్త్రి వెలుగులోకి తెచ్చారు.

టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం ..

విశాలాంధ్ర-కోట: టీడీపీతోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి పలగాటి భాస్కర్ రెడ్డి, తిరుపతిజిల్లా నియోజకవర్గ ప్రధానకార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి పేర్కొన్నారు. కోట మండలం కొక్కుపాడు పంచాయతీలో వెంకన్నపాలెం పంచాయతీ వీరారెడ్డి సత్రంలో శనివారం టీడీపీ మేనిఫెస్టోలో మహిళా సాధికారితా కోసం ప్రవేశపెట్టిన మహాశక్తి పథకంపై రచ్చబండ కార్యక్రమం, ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈపథకంలో భాగంగా ప్రతికుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి ఏడాదికి 15 వేల రూపాయలు, ఆడబిడ్డ నిధి కింద ప్రతి మహిళకు నెలనెల1500 రూపాయలు దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు అంతేకాకుండా జిల్లాలో ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ కోసం రాబోయే ఎన్నికల్లో అనుభవజ్ఞుడైన నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గెలిపించేందుకు ప్రతిమహిళ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సర్వోత్తమ్ రెడ్డి, వెంకన్నపాలెం సర్పంచ్ కోకర్ల మధు యాదవ్,మండల ఉపాధ్యక్షుడు మర్రి.అనిల్, మాజీ మండలాధ్యక్షులు గుర్రం అశోక్ కుమార్,కందలి బాలకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు జితేందర్ రెడ్డి, మర్రిపోలయ్య, మహిళా నాయకులు మాజీ జడ్పిటిసి భారతి రెడ్డి, సౌజన్య, శ్యామలమ్మ, పోలమ్మ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు మహిళలు ధైర్యంగా ముందడుగు వేయాలి

- న్యాయవాది ప్రజ్ఞశ్రీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : స్త్రీలు అన్ని రంగాలలో నేడు పురుషులతో సమానం గా ఉన్నారని, స్త్రీలు తమ హక్కుల సాధనకు ధైర్యంగా ముందడుగు వేయాలని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థిని, న్యాయవాది ప్రజ్ఞశ్రీ అన్నారు. శనివారం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉమెన్స్ ఈక్వాలిటీ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది, కళాశాల పూర్వ విద్యార్థి ప్రజ్ఞశ్రీ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ స్త్రీలు అన్ని రంగాలలో నేడు పురుషులతో సమానం గా ఉన్నారనీ, కానీ ఈ స్థాయికి చేరడానికి చాలా పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ధైర్యంగా స్త్రీలు ముందడుగు వేయాలని కోరారు. నేడు స్త్రీలకు ప్రభుత్వం కల్పించిన చట్టాలను వివరించారు. కళాశాల మహిళా సాధికారత విభాగ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ దీనదయాళ్, మహిళా సాధికారత విభాగ అధిపతి శైలజ, కళాశాల వ్యాయామ విభాగాధిపతి నరసింహ రావు, సుమతి, పద్మప్రియ, పద్మ మాలిని, సుజాత, శ్రీరాములు తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

సూళ్లూరుపేట లో మున్సిపల్ సమావేశం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని శ్రీశక్తి భవనం లో శనివారం మున్సిపల్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మూడు గంటలకు సమావేశం ప్రారంభం కావలసి ఉండగా మూడు గంటల 20 నిమిషాల వరకు కౌన్సిలర్ సభ్యులు హాజరు కాలేదు. మూడు గంటల 25 నిమిషాలకు 8 మంది కౌన్సిలర్ సభ్యులు ముగ్గురు కోఆప్షన్ నెంబర్ సభ్యులు హాజరయ్యారు. ఈ సమావేశానికి మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి పాల్గొన్నారు. 37 అంశములపై అజెండాను ప్రవేశపెట్టగా అందులో 35 అంశములను కౌన్సిలర్ సభ్యులు ఆమోదించడం జరిగింది. ఈ సమావేశంలో కౌన్సిలర్ సభ్యులు తమ వార్డులలో కాలవలు రోడ్లు వేయించాలని చైర్మన్ కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి మాట్లాడుతూ అన్ని వార్డులలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సమావేశానికి కొంతమంది కౌన్సిలర్లు హాజరు కాలేదు. సమావేశానికి హాజరైన సభ్యులతోనే సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ కొన్ని వార్డులలో సాంక్షన్ అయినా రోడ్లు, కాలువలు వెంటనే పని ప్రారంభించాలని మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. ఈ సమా వేశంలో మున్సిపల్ కమిషనర్ నాగిశెట్టి నరేంద్ర కుమారు, మున్సిపల్ అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ రెవెన్యూ అధికారుల సర్వే పరీక్షలో ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు: జెసి

విశాలాంధ్ర - తిరుపతి : 27న అనగా రేపు ఆదివారం శ్రీ గోవింద రాజస్వామి ఆర్ట్స్ కళాశాల, తిరుపతి నందు గ్రామ రెవెన్యూ అధికారులకు జరుగు సర్వే పరీక్షకు సంబంధించి అభ్యర్థులకు జెసి డికే బాలాజీ పలు సూచనలు చేస్తూ పరీక్ష హాల్ నందు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదని తెలిపారు.ఇందులో ముఖ్యంగా రేపటి పరీక్షకు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరములు, స్టడీ మెటీరియల్స్, స్మార్ట్ వాచీలు, మొబైల్ ఫోనులు పరీక్ష హాలు నందు అనుమతించబడవని, అభ్యర్థులందరూ దయచేసి పై సూచనలను పాటించి సహకరించవలసినదిగా వారు ఆ ప్రకటనలో తెలిపారు.

5న మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల సర్వసభ్య సమావేశం వచ్చే నెల 5వ తేదీ మంగళవారం ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మండల సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు తప్పకుండా హాజరు కావాలని ఆయన కోరారు.

ఏడేళ్ల విద్యుత్ కనెక్షన్‌ల సమస్యకు పరిష్కారం

- చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవ
- లబ్ధిదారులకు విద్యుత్ మీటర్లు ఎన్‌ఓసిల పంపిణీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం పేరూరు పంచాయతీలో విద్యుత్ మీటర్ల జాతర నెలకొంది. దాదాపు 7 సంవత్సరాలుగా కరెంట్ కనెక్షన్ లేకుండా చీకటి బతుకులతో చితికిపోయారు. ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చొరవతో వారి జీవితాల్లో వెలుగులు నింపారు. భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత ప్రాతిపదికన విద్యుత్ కనెక్షన్ కు అవకాశం కల్పించారు. శనివారం పేరూరు పంచాయతీలోని ధర్మరాజుల ఆలయం ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది. లబ్ధిదారులకు మీటరు కనెక్షన్లకు అవసరమైన ఎన్‌ఓసీలను తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అందించారు. మొదటి దశలో 365 మందికి స్వయంగా మోహిత్ రెడ్డి ఎన్‌ఓసీలను అందించారు. లబ్ధిదారులు సైతం మోహిత్ రెడ్డికి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ తుమ్మలగుంట, పేరూరు వేరు వేరు కాదని, రెండూ తన సొంత పంచాయతీలే అన్నారు. డీకేటి, కాలువ పోరంబోకు స్థలాలలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టడంతో విద్యుత్ కనెక్షన్ లకు గతంలో అభ్యంతరాలు తెలిపారన్నారు. ఏళ్లుగా ప్రజలు నివాసం ఏర్పరు చుకుని ఉంటున్నారు. ప్రజా సమస్యలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామన్నారు. ఇందుకు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కృషి అభినందనీయమని కొనియాడారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ మీటరు మంజూరు చేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. అదనపు రుసుం ఎవరికీ చెల్లించవద్దని, అవినీతి రహితంగా మీటర్ల జారీ ప్రక్రియ జరగాలని స్పష్టం చేశారు. సీఎం మోహన్ రెడ్డి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసే అభివృద్ధి ప్రజలకు బాగా తెలుసన్నారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా వంటి అనేక పథకాల ద్వారా నగదు నేరుగా పేదల అకౌంట్‌లలో జమ అవుతుందన్నారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో మాదిరి జన్మభూమి కమిటీలు లేవన్నారు. ఎవరి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ప్రభుత్వ పథకాల లబ్ది ప్రజలకు చేరుతుందన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి రాష్ట్రంలో ఎక్కడా జరగనంత గా అభివృద్ధి చేసి చూపుతున్నారని వివరించారు. 24-7 విద్యుత్ కు సబ్ స్టేషన్ నిర్మాణం..పేరూరు పరిధిలో మీటర్ల ఏర్పాటు క్రమంలో అదనపు విద్యుత్ లోడ్ పెంచేందుకు ప్రత్యేకించి సబ్ స్టేషన్ నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. త్వరలో కార్యరూపం దాల్చనుందని వెల్లడించారు. ఇప్పటికే మీటర్లు, స్తంభాలు, విద్యుత్ లైన్ లు ఏర్పాటుకు ప్రభుత్వం రూ.12 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇకపై మీకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ధైర్యంగా ఉండాలంటూ పేరూరు వాసులకు సూచించారు. త్వరలో ఇంటి పన్నులు కూడా ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ఎన్‌ఓసి ల ద్వారా దరఖాస్తు చేసుకున్న 48 గంటల్లో విద్యుత్ మీటర్ ను అందజేస్తారని తెలిపారు.పేరూరు పరిసర ప్రాంతాల్లో 24-7 విద్యుత్ ను అందించేందుకు జూ పార్కు, సి.మల్లవరం, గొల్లపల్లి, వకుళామాత ఆలయం వద్ద సబ్ స్టేషన్ ల నిర్మాణం త్వరలో పూర్తవుతుందన్నారు. ఇందుకు దాదాపు రూ.30 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేశామని విశ్వసిస్తేనే 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఓటు వేసి ఆశీర్వదించాలని తుడా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నమ్మ, పేరూరు సర్పంచ్ దామినేటి కేశవులు, ఉప సర్పంచ్ పరంధామ రెడ్డి, ఎంపీటీసీలు మూలం చంద్రమోహన్ రెడ్డి, నవ నీతమ్మ, పార్టీ అధ్యక్షులు జానకిరామరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు చెంచు మోహన్ యాదవ్, సీనియర్ నాయకులు కృష్ణమూర్తి రెడ్డి, జాన్, మోహనాచారి, గణపతి, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర
చిత్తూరు జిల్లా

28న ముఖ్యమంత్రి నగరికి రాక : కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: జగనన్న విద్యా దీవెన ఏప్రిల్ -జూన్ 2023 త్రైమాసికం కార్యక్రమం ప్రారంభోత్సవంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్.జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 28న చిత్తూరు జిల్లా నగరికి విచ్చేయనున్నారని కలెక్టర్ ఎస్.షన్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి 28న ఉదయం 10.15 గంటలకు నగరిలోని కీలపట్టు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారని తెలిపారు. అనంతరం హెలిప్యాడ్ నుండి రోడ్డు మార్గాన సభా వేదికకు చేరుకొని ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించి లబ్ధిదారులనుద్దేశించి ప్రసంగిస్తారని, అనంతరం కంప్యూటరు బటన్ నొక్కి జగనన్న విద్యా దీవెన ఏప్రిల్ - జూన్ 2023 త్రైమాసిక లబ్ధి ని లబ్ధిదారుల ఖాతాలకు జమ చేస్తారని తెలిపారు. తదుపరి మధ్యాహ్నం 1.25 గంటలకు నగరి డిగ్రీ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి బయల్దేరి రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

28న గ్రీవెన్స్ రద్దు: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : ఈనెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్తూరు జిల్లా నగరి లో జగనన్న విద్యా దీవెన రాష్ట్ర స్థాయి కార్యక్ర మాన్ని లాంఛనంగా ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లా అధికారులందరూ ఈ పర్యటనలో నిమగ్నమై ఉన్నందున జిల్లా కేంద్రంలో జరిగే గ్రీవెన్స్‌డే ను ఈ నెల 28 న రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్.షన్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఘనంగా గద్దర్ సంస్మరణ సభ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని దళిత సంఘాల ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట ప్రజా విప్లవ గాయకుడు గద్దర్ సంస్మరణ సభ నిర్వహించారు. గద్దర్ కు సంబంధించిన అనేక పాటలను పాడి ప్రజా గాయకుడిని గుర్తించుకున్నారు. ఆయన చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు మాట్లాడుతూ గద్దర్ ఎన్నో పాటలతో విప్లవాలను తీసుకొచ్చారని ప్రజా సమస్యల పట్ల దళిత సంఘాల పట్ల ఎప్పటికప్పుడు పోరాటం చేసిన వీరుడు అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో తన పాటలతో ప్రజల్లో విప్లవాలను తీసుకొచ్చి తెలంగాణ సాధనకు కృషి చేస్తారన్నారు. అలాంటి మహోన్నత వ్యక్తి సంస్మరణ సభ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. నేటి సమాజం ఆయనను ఆదర్శంగా తీసుకుని సమ సమాజ స్థాపన కోసం ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు రాజు, కృష్ణప్ప, చిన్న రాయుడు , శంకరప్ప, వెంకటరమణ పాల్గొన్నారు.

రైతులకు ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని భీమ గాని పల్లి గ్రామ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం రాయితీపై ఇచ్చే ఉలవలు పంపిణీని ఏవో రాజేష్ శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి పికేఎం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమరనాథ్ రెడ్డి పాల్గొని రైతులకు ఉలవలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో ఉన్న వేరుశనగ రైతులు వారి వారి పొలాల్లో ఉలవలు వేసుకునే విధంగా సకాలంలో రాయితీపై రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఉలవలు ఇస్తుందన్నారు. మండలంలోని 22 రైతు భరోసా కేంద్రాల్లో 459 క్వింటాళ్ల ఉలవలు రైతులకు అందుబాటులో ఉంచామన్నారు. ప్రతి రైతు పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంకు పుస్తకం తీసుకుని వెళ్లి రైతు భరోసా కేంద్రాల్లో ఉలవలు తీసుకోవాలని కోరారు. రైతు సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా తమ ప్రభుత్వం రాత్రి పై విత్తనాలు ఇస్తారన్నారు. రైతులు బాగుంటే గ్రామాలు, రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు నాగరాజు రెడ్డి, రామచంద్రారెడ్డి, జయరాం రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీ లు పాల్గొన్నారు.

ఘనంగా రంజిత్ షా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పలమనేరు: మాజీ విద్యార్థి సంఘ నాయకుడు ప్రస్తుత గవర్నమెంట్ పి పి పలమనేరు కోర్టులో విధులు నిర్వహిస్తున్న పలమనేరు పట్టణానికి చెందిన రంజిత్ షాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు, స్నేహితులు పూల మాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

ఎమ్మెల్యే తిప్పేస్వామి అభిమానుల సంబరాలు

విశాలాంధ్ర-పలమనేరు : స్థానిక పట్టణంలోని ఏటీఎం సర్కిల్ వద్ద శనివారం ఉదయం మడకశిర ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామికి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నియమించడంతో ఆయన అభిమానులు బాణాసంచా పేల్చి స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చెంగారెడ్డి, కౌన్సిలర్ నాగరాజ్ మాట్లాడుతూ వైసీపీలో ఉండి ప్రజల కోసం నిరంతరం శ్రమించే నాయకుడు ఇలాంటి పదవులు మరెన్నో చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెంగారెడ్డి, వీరభద్ర, ప్రహల్లాద, నాగరాజ్, రహీం ఖాన్, టీఎస్ ఖాదర్ భాష, రమేష్ రెడ్డి, శ్యామ్ సుందర్ రాజ్, జగ్గా, శ్రీనివాసులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మామిడి సాగులో సస్య రక్షణ తప్పనిసరి

విశాలాంధ్ర - కార్వేటినగరం: మామిడి సాగులో సస్యరక్షణ తప్పని సరని జిల్లా ఉద్యానశాఖ అధికారి మధుసూదనరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో మామిడిలో తీసుకోవాల్సిన సస్యరక్షణపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యానశాఖ అధికారి మాట్లాడుతూ మామిడి కాయ కోత అనంతరం 15 నుంచి 20 రోజుల పాటు చెట్లకు విశ్రాంతి కలిగించాలన్నారు. అనంతరం తోటలో అడ్డదిడ్డంగా పెరిగిన కొమ్మలను తొలగించి సూర్యరశ్మి నలు మూలల పడే విధంగా చూడాలన్నారు. ఎండిన పూత కాడ ద్వారా ఎండు తెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉందన్నారు. వీటి నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 10 గ్రాములు, ఒక్క లీటర్ నీటితో కలిపి పూయాలని పేర్కొన్నారు. ఒక లీటరు నీటికి కాపర్ ఆక్సీ క్లోరైడ్ పిచికారీ చేయాలని సూచించారు. బెరడు తొలిచే పురుగుల నివారణకు పెట్రోల్, లేదా క్లోరిపైరిఫాస్తో దూదిని తడిపి ఉంచి రంధ్రాలను బంక మట్టితో కప్పివేయాలన్నారు. చెదలు నివారణకు 1 లీటర్ నీటికి 5 ఎంఎల్ క్లోరిఫైరిఫాస్ చెట్టు చుట్టు వేయాలని తెలిపారు. అలాగే ఏపీఎంఐపీ పీడీ రమణారెడ్డి మాట్లాడుతూ చిన్న, సన్నకారు రైతులకు 80 శాతం, పెద్ద రైతులకు 70 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలను అందిస్తున్నట్లు తెలిపారు. చిత్తూరు డేటా సెంటర్ శాస్త్రవేత్త రెడ్డిరాకు మాట్లాడుతూ 10 సంవత్సరాల నుంచి ఆ పైబడిన చెట్లకు 2 కిలోలు. యూరియా 5 కిలోలు సనస్ ఫాస్పెట్, 1.5 కిలోలు మ్యూరెట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి చెప్పారు. యూరియా లేక పాటా 50 శాతం అగస్టులో, మిగిలిన 50 శాతం ఎరువులను పిందె గోలికాయ సైజులో ఉన్నప్పుడు వేసుకోవాలన్నారు. జింక లోపం నివారణకు 5 గ్రాములు, బోరాన్ రెండు గ్రామనులు నీటిలో కలిపి సిలికారీ చేయాలటారు. కాయలు చేసిన 30 రోజుల లోపే నీరు- పారించాలని తెలిపారు. ఉద్యాన శాఖ హార్టికల్చర్ ఏడీ కోటేశ్వరరావు మాట్లాడుతూ మామిడి తోటలో జనుము, జీలుగ వేసి కలియదున్నాలన్నారు. ఎండు తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ మూడు గ్రాములు, 1 లీటర్ నీటితో కలిపి పిచికారీ చేయడం వల్ల ఎండుగు తెలుగులు నివారించ వచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంసీ వైస్ చైర్మన్ గోపి, మైస్సార్సీపీ మండల కన్వీనర్ శేఖర్రాజు. ఎవొ హేమలత, ఓఈవాలు గాయత్రి, హిమాద్రి. మామిడి రైతులు పలువురు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసిన వారికే ఓట్లు వేయండి: మంత్రి పెద్దిరెడ్డి

- ఇంటింటికీ గండికోట రిజర్వాయర్ నీరు - సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

విశాలాంధ్ర - రొంపిచెర్ల: గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన వారికే ప్రజలు ఓట్లు వేసి గెలిపించాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆయన శనివారం మండలంలోని బొమ్మయ్యగారి పల్లి, పెద్ద గొట్టిగల్లు గ్రామ పంచాయతీలలో పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన పెద్దగొట్టిగల్లులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి చేసిన పార్టీలను మళ్ళీ ఎన్నికలలో గెలిపించు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పుంగనూరు నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు త్రాగునీటి కోసం గండికోట రిజర్వాయర్ నుండి నీటిని తీసుకొని వస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలోను ఓవర్ హెడ్ ట్యాంక్ లను నిర్మించామని ఆ తాగునీటి ట్యాంకులకు నీటిని నింపి, ఆ నీటిని కుళాయిల ద్వారా ఇళ్లకు సరఫరా చేస్తామని అన్నారు. మారు మూల గ్రామాలకు సైతం తారు రోడ్డు, సీసీ రోడ్లు వేశామని తెలిపారు. లింక్ రోడ్లను కూడా తారు రోడ్లు గా మార్చామని అన్నారు. అలాగే నష్టాల్లో వున్న సహకార సంఘంను లాభాల బాటలోకి తీసుకురావడం జరిగిందన్నారు. ప్రస్తుతం బంగారు రుణాలు, రైతు రుణాలు ఇవ్వడంలో సహకార సంఘం ముందు ఉందన్నారు. అదేవిధంగా ప్రజలు కూడా సహకార హెచ్ పీ పెట్రోల్ బంక్ ఫిల్లింగ్ స్టేషన్ ను అభివృద్ధి చేసేందుకు కృషి చేయాలని కోరారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

అనారోగ్యంతో ఆపదలో ఉన్న వారికి ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నిధులు మంజూరు చేయించి, పంపిణీ చేశారు. మోటుమల్లెల కు చెందిన పి. హితేష్ బాబు కు రూ.64వేలు, రొంపిచెర్లకు చెందిన ఎస్.లలితకు రూ. 42 వేలు, పెద్దమల్లెల కు చెందిన ముత్యాలు కు రూ.15 వేలు చెక్కులను పంపిణీ చేశారు. బొమ్మయ్యగారి పల్లి గ్రామ పంచా యతీలోని చల్లావారి పల్లెకి చెందిన వెంకటేశ్వర వర ప్రసాద్ రోడ్డు ప్రమాదం లో మృతి చెందగా అతని కుటుంబానికి రూ.5 లక్షల భీమా పరిహారంను మృతిని భార్య మాధవి బ్యాంక్ ఖాతాలో జమ చేసి రసీదును అంద జేశారు. కుటుంబ యజమాని చనిపోయిన నెల రోజుల లోపే వైఎస్సార్ బీమాను బాధిత కుటుంబానికి అందించారు.

పలు ప్రారంభోత్సవాలు

రాష్ట్ర అటవీ, గనుల, విద్యుత్ శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రొంపిచెర్ల మండలంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవం చేశారు. రొంపిచెర్ల మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో రూ.50 లక్షలతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గదులను ప్రారంభించారు. రొంపిచెర్ల సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దగొట్టిగల్లులో రూ.1.40 కోట్లతో నిర్మించిన హెచ్‌పీ పెట్రోల్ బంక్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, టీటీడీ పాలక మండలి సభ్యులు పోకల అశోక్ కుమార్, జిల్లా డీసీసీబీ చైర్మన్ రెడ్డెమ్మ, ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు దేవులపల్లి హరినాథ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లా లక్ష్మీ, వైస్ ఎంపీపీ విజయ శేఖర్, నూలు రెడ్డెప్ప, వైసీపీ నాయకులు చెంచురెడ్డి, డాక్టర్ చల్లా శ్రీనాథ్, మదనమోహన్ రెడ్డి, కోటా వెంకటరమణ, యర్రంరెడ్డి, సూర్య నారాయణ రెడ్డి, యుగంధర్ రెడ్డి, సర్పంచ్ సుష్మ, నాగిరెడ్డి, ఎంపీటీసీ లక్ష్మీ కమలాకర్ రెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా - మాజీ సర్పంచ్ మృతి

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : మండలంలోని వింజం మాజీ సర్పంచ్ ఎర్ర చేను వద్ద ట్రాక్టర్ బోల్తా పడటంతో మృతి చెందాడు. గంగాధర నెల్లూరు మండలం వింజం పంచాయతీ పాతూరునత్తంకు చెందిన కృష్ణమందడి కుమారుడు మాజీ సర్పంచ్ ఆనంద్ (36) పాతూరు నత్తం గ్రామం నుండి చింతారెడ్డిపల్లి ఎర్రచేనుకు ఇటుకరాయి లోడ్ చేసుకుని ట్రాక్టర్ తోలుకుని వెళుతుండగా మార్గమధ్యంలో బ్రేక్ ఫెయిల్యూర్ కావడంతో ట్రాక్టర్ బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆనంద్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలో కూలీలు నలుగురు సురక్షితంగా బయటపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రైతులకు ఉలవలు పంపిణీ

విశాలాంధ్ర- సదుం : తిమ్మానాయన పల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ మురళి రెడ్డి ఆధ్వర్యంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ ఖాదర్ వల్లి సబ్సిడీ ఉలవలు శనివారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో వాలంటీర్లు రెడ్డెమ్మ, వసం త, వార్డ్ మెంబర్లు పెద్ద రెడ్డప్ప, అమరావతి, పాల్గొన్నారు. తమ పంచాయతీ కి 1320 కేజీ ల ఉలవలు వచ్చాయన్నారు.

వీధి కుక్కలపై సమగ్ర నివేదిక పంపండి

- జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి ఆదేశం
- విశాలాంధ్ర కథనానికి స్పందన

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని వీధికుక్కల పై నివేదిక పంపాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి వెదురుకుప్పం ఈఓ అండ్ పిఆర్డీ పురుషోత్తం కు ఆదేశాలు జారీచేశారు. ఇటీవల మండలంలోని గ్రామాల్లో వీధికుక్కలు రెచ్చిపోయి 20 నెలల వ్యవధిలో 834 మంది కుక్క కాటుకు గురై ఆసుపత్రి పాలయ్యారు.అదే విధంగా గొర్రెలు,మేకలు,ఆవులను సైతం పాడి నష్టపోయిన సంఘటన పై ఈ క్రమంలో ఈనెల 21న విశాలాంధ్ర దినపత్రిక లో 'పల్లెల్లో రెచ్చిపోతున్న గ్రామ సింహాలు' అన్న శీర్షిక న వార్త ప్రచురితమైన విషయం విదితమే. ఈ నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి స్థానిక మండల అధికారులకు సమగ్ర నివేదిక పంపాలని ఆదేశాలు జారీచేశారు. కాగా ఈఓ అండ్ పిఆర్డీ పురుషోత్తం ఇప్పటికే ఆయా పంచాయితీ కార్యదర్శుల ద్వారా నివేదికలు, తీసుకోవాల్సిన చర్యలను పర్యవేక్షణ చేస్తున్నట్లు వివరించారు.

అర్జున్ రెడ్డి ని సత్కరించిన రాజేష్, భానుప్రకాష్ రెడ్డి

విశాలాంధ్ర - కార్వేటినగరం : వైసీపీ షోషియల్ మీడియా ఇంచార్జ్ అర్జున్ రెడ్డి ని హైదరాబాద్ ఆఫీస్ నందు సాధరంగా కలిసి దుశ్శాలువా కప్పి పుష్ప గుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు జి.డి. నెల్లూరు వై.యస్.ఆర్.సి.పి నాయకులు రాజేష్, జెన్ అకాడమి ఉపాధ్యక్షులు భానుప్రకాష్ రెడ్డి, ఆర్. వి. రమణలు. అర్జున్ రెడ్డి వైసీపీ కోసం చేస్తున్నటువంటి సేవలు అమోగమని కొనియాడారు.

చంద్రయాన్ 3 సక్సెస్ భారత్‌కు గర్వకారణం

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు : చంద్రయాన్ 3 విజయవంతం కావడంతో ప్ర పంచ దేశాల్లోనే భారత దేశం ప్రతిష్టకు ఎంతో గర్వకారణమైందని ఎట్టే రి శ్రీభానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ నాగేశ్వర రావు, ప్రిన్సిపాల్ లావణ్య అన్నారు. శాస్త్రవేత్తలు కృషి కారణంగా చంద్రయాన్ 3 విజయవంతం అయినందుకు గంగాధర నెల్లూరు మండ లం కోటాగరం పంచాయతీ ఎట్టేరి గ్రామం లో గల శ్రీభానోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ మైదానంలో శనివారం పలువురు విద్యార్థులు ఐఎస్‌ఆర్‌ఓ - ఇస్రో అక్షరాల ఆకారంలో కూర్చున్నారు. పలువురు విద్యార్థులు టీచర్లు తో కలిసి కరస్పాండెంట్ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ లావణ్య ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశం శాస్త్ర సాంకేతిక రంగాల్లో పురోగతి సాధించిందనడానికి ఈ ప్రయోగం ఒక నిదర్శన మన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు విజయం భారతదేశ ప్రజలందరి విజయంగా అభివర్ణించారు.

అప్పుల బాధతో హోంగార్డు ఆత్మహత్య

విశాలాంధ్ర -పుంగనూరు: అప్పుల బాధతో హోంగార్డు రమేష్ రాజు ఆత్మహత్య చేసుకున్న సంఘటన పట్టణంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు .. పట్టణంలోని కట్టకింద పాలెంకు చెందిన రమేష్ రాజు (45) పుంగనూరు పోలీస్ స్టేషన్ లో హోం గార్డుగా పనిచేస్తున్నారని తెలిపారు. కొన్ని ఆర్థిక ఇబ్బందుల వల్ల శనివారం పట్టణ శివారు ప్రాంతంలో 50వ మోరవ వద్ద చెట్టుకు. ఉరి వేసుకుని ఆత్మ హత్య చేసుకున్నాడు. మృతు డు రమేష్ రాజుకు భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె వున్నారని తెలిపారు. దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలుపుతామని పేర్కొన్నారు.

ముస్లిం ఏక్త మంచ్ రాష్ట్ర అధ్యక్షుడుగా మహమ్మద్ అలీ (అలీ భాయ్)

విశాలాంధ్ర- పులిచెర్ల కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు కి చెందిన మహమ్మద్ అలీ(అలీ భాయ్)ని న్యూఢిల్లీకి చెందిన ముస్లిం ఏక్త మంచ్ రాష్ట్ర అధ్యక్షు డుగా నియమిస్తూ ఆ సంస్థ జాతీ య ప్రధాన కార్యదర్శి నౌమాన్ ఆర్కే చౌహన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ వ్యాప్తం గా ముస్లింలపై జరుగుతున్న అన్యాయాలను అరిక ట్టడానికి, ముస్లింల హక్కుల కోసం పోరాడేందుకు కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రావాల్సిన హక్కుల కోసం ముస్లింలను ఏకతాటిపై నడిపేందుకు ఈ సంస్థ పని చేస్తుందని ఆయన అన్నారు. హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో నడిచే సంస్థని అన్నారు. నా మీద నమ్మకం ఉంచి ఈ పదవిని నాకు ఇచ్చిన నౌమాన్ ఆర్కే చౌహన్, మహమ్మద్ జబరుల్లా షరీఫ్, గఫర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

పుంగనూరు సీఐగా రాఘవరెడ్డి

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు అర్బన్ సీఐగా పనిచేస్తున్న మధుసూదన్ రెడ్డి గత కొద్దిరోజుల క్రితం రైల్వే కోడూరు కు బదిలీపై వెళ్లడంతో అప్పటి నుంచి గంగవరం సిఐ అశోక్ కుమార్ ఇన్‌చార్జి సీఐగా విధులు నిర్వహించారు. చాలా రోజులుగా అర్బన్ సర్కిల్ ఖాళీగా ఉండడంతో అనంతపురం ఎస్ఐగా పనిచేస్తున్న రాఘవరెడ్డి ప్రమోషన్ పై పుంగనూరు అర్బన్ సీఐగా వచ్చారు. ఆయన శనివారం పోలీస్ స్టేషన్‌లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా సిఐ రాఘవరెడ్డి మాట్లాడుతూ ప్రజలు, రాజకీయ పార్టీలు రాజ్యాంగ బద్ధంగా నడుచుకోవాలని కోరుతున్నా మన్నారు ఎంతటి వారైనా సరే శాంతి భద్రతులకు విఘాతం కలిగిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు చేపడుతామన్నారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రజలు స్వచ్ఛందంగా వాహనాలు రాకపోకలు నిర్వహిం చాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు పట్టణ పరిధిలో ఎక్కడ జరిగినా ప్రజలు తమకు స్వయంగా సమాచారం ఇవ్వాలని కోరారు.

ఘనంగా సాయిబాబా ఆలయం వార్షికోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం: సాయి బాలాజీ నగర్లో వెలసి ఉన్న శ్రీషిరిడీ సాయినాధుని ఆలయంలో 16వ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వ హించారు. అనంతరం స్వామివారిని పట్టు వస్త్ర సుగంధ భరిత పుష్పమాలికలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనమ్ము కల్పించారు. ఆలయంలో వేద పండితులు వేద మంత్రాలతో ప్రత్యేక హెూమాలు నిర్వహించారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి కుమార్తె వైసీపీ నాయకురాలు కృపాలక్ష్మి, అనిల్ దంపతులు పాల్గొని స్వామివారిని దర్శించు కున్నారు. వారిని ఆలయ కమిటీ అధ్యక్షుడు బాలాజీ, ఎంపీపీ లత దంపతులు వారికి శాలువలు కప్పి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందించారు. మధ్యాహ్నం బెంగళూరుకు చెందిన మాధవరాజు. సుమారు వెయ్యి మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ ధనంజయవర్మ, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, మండల కో ఆప్షన్‌మెంబరు పట్నం ప్రభాకర్‌రెడ్డి, రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శి ధనంజయరెడ్డి. కమిటీ ఉపాధ్యక్షులు రాజశేఖర్, కమిటీ సభ్యులు చిరంజీవిరెడ్డి, శేషాద్రి, పురుషోత్తంరాజు, ఆర్చకులు బాలుస్వామి, కవిస్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు.

వెనుకబడిన చిత్తూరు జిల్లాను ఆదుకోవాలి: సీపీఐ

విశాలాంధ్ర-నగరి : ఈనెల 28వ తేదీన నగరి కి విచ్చేయనున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విచ్చేయనున్న సందర్భంగా వారికి సీపీ ఐ నగరి నియోజకవర్గ సమితి తరపున స్వాగతం పలుకుతూ నగరికి విచ్చేసే సందర్భంగా చిత్తూరు జిల్లా విభజన జరిగిన తర్వాత అన్ని విధాల వెనకబడిన జిల్లాగా ఉందని, మీరు ఈ సందర్భంగా చిత్తూరు జిల్లాలో విద్య, వైద్య రంగాలకు సంబంధించి విద్యార్థులకు చదువుకోవాటానికి రాష్ట్ర కేంద్రస్థాయి యూనివర్సిటీల ఏర్పాటు చేయాలని, అన్ని సౌకర్యాలతో ప్రభుత్వ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని నేడు జిల్లాలో మూతపడిన చిత్తూరు షుగర్ ఫ్యాక్టరీ , నేతాజీ షుగర్ ఫ్యాక్టరీలను తెరిపించి చెరకు రైతును ఆదుకోవాలని, నేడు జిల్లాలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసి పరిశ్రమలు నెల కొల్పి యువతను కాపాడాలని సీపీఐ కోరుతోందన్నారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా స్కీం వర్కర్లకు పనిచేస్తున్న అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలు పెంచి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, నగరిలో నేత కార్మికులకు, విద్యుత్తు ఛార్జీలను తగ్గించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రిని కోరుతున్నామన్నారు.

మాజీ ఎంపీటీసీ వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-రొంపిచెర్ల: పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి సొంత గ్రామంలో మాజీ ఎంపీటీసీ దుర్గం రాణమ్మ, పలువురు టిడిపి నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో వైసిపి లో చేరారు. వైసీపీలో చేరిన వారు పెద్ద కురవపల్లె, ఊసువారిపల్లె, కు చెందిన శెట్టినాగరాజా, ఎం శ్రీరాములు రెడ్డి,కరుణాకర్, సతీష్, సుజాత ,విశాల, సరోజ ,ఎస్ రియాజ్ ,మదర్ సాహెబ్, ఎం శ్రీరాములు రెడ్డి, ఉన్నారు. వీరికి మంత్రి పెద్దిరెడ్డి వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన టిడిపి నాయకులు మాట్లాడుతూ పార్టీలో ఎంత కష్టపడినా గుర్తింపు రాలేదన్నారు. ప్రస్తుతం టిడిపిలో దాడులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని ఆరోపించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేస్తున్న అభివృద్ధి చూసి పార్టీలో చేరామన్నారు. తామంతా వైసీపీ అభివృద్ధి కోసం కష్టపడి పనిచేస్తామన్నారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ వైసీపీలో చేరిన టిడిపి నాయకులకు మంచి గుర్తింపు ఇస్తామన్నారు వీరికి ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి, జడ్పిటిసి రెడ్డిశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చల్లా లక్ష్మి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి సలీం భాష, హరికృష్ణ రెడ్డి, కోట వెంకటరమణ పాల్గొన్నారు.

245 మంది రైతులకు సబ్సిడీ యూనిట్లు మంజూరు

విశాలాంధ్ర- రొంపిచెర్ల: వాట్ షెడ్ పథకంలో ప్రభుత్వం 245 మంది రైతులకు వివిధ రకాల యూనిట్లను మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రా రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వాట్ షెడ్డు పథకం ద్వారా వ్యవసాయ ఉత్పత్తులు పెంచుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందన్నారు. దీనిలో భాగంగా రొంపిచర్ల మండలానికి చెందిన 245 అంది రూ.62.35 లక్షల విలువగల వ్యవసాయ పనిముట్లు, పరికరా లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మైనారిటీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గా రాయల్ అక్బర్

విశాలాంధ్ర - వి కోట: మైనారిటీ హక్కుల పోరాట సమితి చిత్తూరు జిల్లా అధ్యక్షులు గా వి. కోట మండ కేంద్రానికి చెందిన ఎం. అక్బర్ (రాయల్ అక్బర్) ను మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి నియమించారు. ఈ విషయాన్ని పత్రికలకు తెలియజేసిన ఎంహెచ్‌పి ఎస్ జిల్లా అధ్యక్షులు అక్బర్ మాట్లాడుతూ నియామక పత్రం అందుకున్న అక్బర్ ను జిల్లా లోని అన్ని మండలాల్లో కమిటీ లు వేసి మైనారిటీ ల సంక్షేమం కోసం కృషి చేయాలని , సమస్యల సాధన కోసం పాటుపడాలని రాష్ట్ర అధ్యక్షులు కోరినట్లు తెలిపారు. తన పై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షులు గా నియమించిన రాష్ట్ర అధ్యక్షులు షేక్ ఖాజావలి కి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖయ్యూం పాల్గొన్నారు.

స్విమ్స్ వైద్యులకు పదోన్నతులు

విశాలాంధ్ర - తిరుపతి: శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్)లో దీర్ఘకాలంగా పెండింగులో వున్న వివిధ విభాగాలలో పనిచేస్తున్న వైద్యులకు పదోన్నతులు కల్పించారు. తిరుమల తిరుపతి దేవస్థానముల ఈ వో ఎ.వి. ధర్మారెడ్డి చేతుల మీదుగా వైద్యులకు పదోన్నతుల పత్రలను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో ఎ.వి. ధర్మారెడ్డి మాట్లాడుతూ స్విమ్స్‌ని వైద్యులు దీర్ఘకాలికంగా పదోన్నతుల కోసం అభ్యర్థిస్తున్నారని, వారి అభ్యర్ధనను పరిగణలోకి తీసుకొని వారి యొక్క పనితీరుము. ప్రతిభను ప్రాదేశికంగా పదోన్నతలు కల్పించామని, ఈ విధంగా పదోన్నతులు పొందిన వైద్యులు తమ వృత్తి పట్ల మరింత అంకిత భావంతో పనిచేసి స్విమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి దోహదపడాలని ఆకాంక్షించారు. త్వరితగతిన వారికి పదోన్నతులు కల్పించి వారి సమస్యలకు పరిష్కారమయ్యే దిశగా ప్రయత్నించి. వారికి పదోన్నతుల అవకాశం కల్పించారు. 38 మందికి సీనియర్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్స్, అసోసియేట్ ప్రొఫెసర్లుగా వివిధ విభాగాల వైద్యులకు పదోన్నతుల ప్రోసీడింగ్స్‌ను అందించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి సదాభార్గవి మాట్లాడుతూ..తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో ఆదేశాను సారం ఈ పదోన్నతుల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఎవరికి ఎటువంటి అభ్యంతరం కలగ కుండా చేయడం జరిగిందని తెలిపారు. ఈ పదోన్నతుల ప్రక్రియలో పూర్తిగా సహక రించిన స్విమ్స్ డీన్ డా.అల్లాడి మోహన్ కి రిజిస్ట్రార్ డా.అపర్ణ. ఆర్.బిట్ల కి, మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ కి, కమిటీ సభ్యులను, వారి కార్యాలయ సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన వైద్యులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో వున్న పదోన్నతుల సమస్యలను పరిష్కరించి తమకు ఆర్డర్సను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానం ఈ.వో ఎ.వి.ధర్మారెడ్డి కి, స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి సదాభార్గవి కి తమ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ స్విమ్స్ ఆసుపత్రి అభివృద్ధికి తామంతా కలిసి కట్టుగా కృషి చేస్తామని తమ ఆనందం వ్యక్తం చేశారు.

బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకుందాం..

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని శ్రీకాళహస్తి శాసనసభ్యులుగా గెలిపించుకుందామని తెలుగు మహిళలు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి మండలం అక్కుర్తిలో శనివారం వారు తెలుగుదేశం పార్టీ ఇటీవల ప్రకటించిన మినీ మేనిఫెస్టోపై ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలను ఆదుకోవడానికి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మహాశక్తి పేరుతో పథకాలు ప్రకటిం చారన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారన్నారు. ఆడబిడ్డ నిధి కింద ప్రతి ఇంటిలో ఎంతమంది ఆడబిడ్డలు ఉన్నా ప్రతి ఒక్కరికీ ఏడాది రూ.15 వేలు ఇస్తారన్నారు. 18- 59 ఏళ్ల మధ్య వయసు గల మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థికసాయం చేస్తారన్నారు. రైతులకు ఏడాదికి రూ.20వేలు వ్యవసాయం కోసం ఇస్తారన్నారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం కల్పిస్తామన్నారు. ఇవి జరగాలంటే 2024లో జరిగే ఎన్నికల్లో టీడీపీని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగనేని చెంచయ్య నాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కామేష్ యాదవ్, క్లస్టర్ ఇంచార్జి బత్తిరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు కృష్ణ యాదవ్, రవీంద్రనాథరెడ్డి, దొరై రాజ్ రెడ్డి, సతీష్, వెంకటముని, సుబ్రహ్మణ్యంనాయుడు, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, కుమారి, శ్రీలక్ష్మి, ఊహ, జయశ్రీ, మాధవి, సుబ్రహ్మణ్యం, శివ ప్రసాద్, సుదర్శన్, సునీత, శ్రీనివాసులు, గంగయ్య, తిరుపాలు, నరేష్, బాలరామయ్య, కృష్ణమ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో ఘనంగా ఫిట్ ఇండియా

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జాతీయ క్రీడ దినోత్సవం వేడుకల కార్యక్రమాన్ని ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురాస్కరించుకొని కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి. ప్రభాకర రెడ్డి ఆధ్వర్యంలో కళాశాల జాతీయ సేవా పథకం సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేట్ డీన్ డాక్టర్ జి ప్రభాకర రెడ్డి సిబ్బంది, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలన్నారు. ఇందు కోసం ప్రతి ఒక్కరు రోజులో 30 నిముషాలు దేహ ధారుద్య వ్యాయామాలను విధిగా చేయాలన్నారు. ఈ సందర్భంగా సిబ్బంది విద్యార్థులు ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ బూనారు. తదుపరి సిబ్బందికి విద్యార్థులు అందరికి కూడా పలు క్రీడలలో పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం అధికారులు డా. రెడ్డి శేఖర్, డా. సరళ, డా. సంతోష్, వ్యాయామ విద్య విభాగం ప్రొఫెసర్ డా. రవికాంత్ రెడ్డి, రాజేశ్వరి ప్రొఫెసర్లు డా. చంద్రికా, డా. రమణ, డా. మంజుల, డా. చలం, డా. గురివి రెడ్డి, జాతీయ సేవా పథకం వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

8న సీపీఐ బహిరంగ సభను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-తొట్టంబేడు: 'రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి..' నినాదంతో సెప్టెంబరు 8వ తేదీ తిరుపతిలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ తొట్టంబేడు మండల కార్యదర్శి రుద్రపాక శ్రీనివాసులు కోరారు. తొట్టంబేడులో శనివారం బస్సు జాతా కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఈ నెల 17న విశాఖ పట్నంలో ప్రారంభమైన సీపీఐ ప్రచార జాతా బస్సుయాత్ర వచ్చే నెల 8న తిరుపతిలో ముగుస్తుందన్నారు. ఈ సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహిం చాలని తలపెట్టామన్నారు. ఈ బహిరంగ సభకు కార్మికులు, కర్షకులు, వ్యాపారు లు, వ్యవసాయ, ఉపాధి హామీ కూలీలు తరలి రావాలని రుద్రపాకు శ్రీనివాసులు కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ కార్యదర్శి మించల శివకుమార్, కృష్ణమ్మ, చెంచమ్మ, రమణమ్మ, మానస, ధనమ్మ, కృష్ణమూర్తి, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యా కేంద్రం ఏర్పాటు: కోఆర్డినేటర్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్య కేంద్రాన్ని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్నట్లు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కోఆర్డినేటర్ కె రమణయ్య శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ స్టడీ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం బిఎన్ కండ్రిగ మండలంలో ఏర్పాటు చేసింది. దీనిని మండలంలోని యువత యువకులు అర్థాంతరంగా పాఠశా లకు కాలేజీలకు నిలిచిపోయిన వారికి సదావకాశం వచ్చిందన్నారు. ఓపెన్ స్కూల్ లో పదవ తరగతి, ఇంటర్మీడియట్,2023 - 2024 విద్యా సంవత్స రానికి అడ్మిషన్లు జరుగుతున్నాయి. మన ప్రాంత ప్రజలు సౌకర్యార్థం ప్రారం భిం చారన్నారు. మండలంలోని ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమా చారం అందించారన్నారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన వారు వివిధ కారణాల చేత బడి మధ్యలో మానేసిన వారు, ఫెయిల్ అయ్యిన వారు, వివిధ కంపెనీల్లో పని చేస్తున్నవారు, వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తూ ఉద్యోగ ప్రమోషన్ కోసం, వివిధ కారణాలు చేత చదువు ఆపేసి పెళ్లి చేసుకుని కుటుం బాలకే పరిమితం అయిన వారికి రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ చదువు కునే అవకాశం కల్పించి సార్వత్రిక విద్యను ప్రవేశ పెట్టారన్నారు. పరిసర ప్రాంతాలలో ఉన్న విద్యార్థులు చిరుద్యోగులు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఓపెన్ స్కూల్లో చేరదలచిన వారు అర్హత కలిగిన వారు టీసీ, రికార్డ్ షీట్, బ్యాంక్ అకౌంట్, ఆధార్ కార్డ్, పదవ తరగతి మార్కులు లిస్ట్, కుల ధ్రువీకరణ పత్రాలు అన్నీ కలర్ జిరాక్సెస్ రెండు కాపీలు, రెండు ఫొటోలతో సంప్రదించాలన్నారు. పూర్తి వివరాలకు ఈ ఫోన్ నెంబర్లను 9502527708, 7702655419 సంప్రదించాలని తెలిపారు.

మోడీని గద్దె దించండి దేశాన్ని కాపాడండి: ఏఐటీయుసి

విశాలాంధ్ర - తిరుపతి: 'మోడీని గద్దె దిం చండి.. దేశాన్ని కాపాడండి..' అంటూ ఏఐటీయుసి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ శివ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక వడమాల పేట గంగమ్మ తల్లి రామ్ రహీం ఆటో స్టాండ్‌లో కరపత్రాల విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి జిల్లా ఆటో వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎన్ శివ మాట్లాడుతూ మోడీ అధికారంలోకి వచ్చిన ఎనిమిది సంవత్సరాల్లో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ వాళ్లకు అప్పనంగా దోచిపెడుతూ కార్పొరేటర్ల కను సన్నుల్లో ప్రభుత్వాన్ని నడుపుతూ అనేక జాతులు, మతాలు కలిగిన భారత దేశంలో హిందు మతోన్మాద శక్తులతో మిగిలిన జాతులపై దాడులు చేసి మతోన్మాదాన్ని ప్రేరేపిస్తూ చేయడానికి ప్రయత్ని స్తోందన్నారు. దేశంలో ప్రజలు అధిక ధరలతో అల్లాడుతూ నిత్యావసర సరుకులు వంట గ్యాసు, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి ప్రజల జీవన విధానాన్ని పూర్తిగా దెబ్బతీశారన్నారు. దేశంలో దళితులు, మైనార్టీలు, మహిళలపై నిత్యం హత్యలు, దాడులు అత్యాచారాలు కొనసాగుతున్నాయన్నారు. ఈనెల 15వ తేదీన విశాఖ పట్టణంలో బయలుదేరిన సీపీఐ బస్సు జాతా సెప్టెంబర్ 8వ తేదీన తిరుపతికి చేరుకొని భారీ బహిరంగ సభ జరుగుతుందని జిల్లా లోని కార్మికులు, రైతులు మేధావులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ బహిరంగ సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి ప్రమీల, ఏ. పరుశురాం, సిద్దిక్ భాష, శంకర్, నాగార్జున, సుధా, రాజా పాల్గొన్నారు.

డేటా సైన్స్ విభాగంలో అంతర్జాతీయ సదస్సు

విశాలాంధ్ర-చంద్రగిరి: మోహన్ బాబు విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగు కళాశాలలో డేటా సైన్స్ విభాగంలో ఈ నెల 24,25,26 తేదీలలో 'డేటా అనలటిక్స్, స్మార్ట్ కంప్యూటింగ్, నెట్ వర్క్' అంశాలపై మూడు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు దాసరి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యుకె లోని బ్రూనెల్ యూనివర్శిటీ కంప్యూటింగ్ ప్రొఫెసర్ డా.జార్జ్ గినియా, ఇథియోపియా నుండి డా.డెరేజ్ యెహెూనెస్, నిట్ ప్రొఫెసర్ కె.చంద్రశేఖర్, పుదుచ్చేరి నిట్ ప్రొఫెసర్ డా.బి.సురేంద్రన్ ఆన్ లైన్ ద్వారా విద్యార్థులకు ఈ విభాగంలో తాజా అన్వేషణ పద్దతులు ప్రస్తుత స్థితి, అవకాశాలు, సవాళ్ళగురించి క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యంబియు వైస్ చాన్సలర్ ఆచార్య నాగరాజ రామారావు, కంప్యూటర్ రంగంలో నిష్ణాతులు కావాలని దేశం మిమ్మల్ని ఆదర్శంగా తీసుకోవాలని ఉద్బోధించారు. రిజిస్ట్రార్ డాక్టర్ సారథి, రీసెర్చ్ డీన్ ఈశ్వర్, ఇన్నావేషన్ డీన్ ఎ.శ్రీనివాసులు, సైన్స్ విభాగాధిపతి ఆచార్య రమణి, కన్వీనర్లు డా.బషీర్, డేటా డా.జ్యోత్స్న పాల్గున్నారు. ఈ సదస్సులో 450 మంది ప్రతినిధులు పాల్గొని పరిశోధనా పత్రాలు సమర్పించారు.

ప్రతి ఇంటికీ 'మన డాక్టర్ మస్తాన్ యాదవ్'

విశాలాంధ్ర- తిరుపతి: వెంకటగిరి నియోజకవర్గ టీడీపీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ 'ఇంటింటికి - మన డాక్టర్ మస్తాన్' అనే కార్య క్రమం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే.. అందులో భాగంగా బంగారుపేట 1వ వార్డ్ అరుంధతి వాడ లో ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుం టున్నారు. ఆ కాలనీలో పందల నాగమణి మణికంఠ వారి ఇల్లు గత టీడీపీ హయాంలో హౌసింగ్ కాలనీతో ఇల్లు కట్టుకున్నారు. వారి ఇల్లు వర్షానికి ఒక పక్క గోడ పడిపోవడంతో రెండు సంవత్సరాల నుంచి చిన్న పిల్లలతో ఇబ్బంది పడుతున్నారు, ఎంతమంది అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరు పట్టించుకోలేదని డాక్టర్ మస్తాన్ యాదవ్ తెలిపారు. డాక్టర్ మస్తాన్ యాదవ్‌ను వెంటనే సంప్రదించి మన డాక్టర్ మస్తాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగమణి నివాసానికి రెండు రోజుల్లో గోడ కట్టించారు. డాక్టర్ మస్తాన్ యాదవ్ చేసిన సహాయానికి నాగమణి కుటుంబ సభ్యులు అందరూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 1 వ వార్డ్ స్థానిక టిడిపి నాయ కులు నియోజకవర్గ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్నేహితు లు పాల్గొన్నారు.

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ(తుడా) చైర్మన్ గా చెవిరెడ్డి మోహిత్ రెడ్డి నిరాడంబరంగా బాధ్యతల స్వీకరణ ప్రక్రియ సాగింది. శనివారం తుడా కార్యాలయంకు చేరుకున్న మోహిత్ రెడ్డికి వీసీ హరికృష్ణ, సెక్రటరీ లక్ష్మీ, ఇతర విభాగాధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం చైర్మన్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వీసీ, సెక్రటరీ, ఇతర అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తుడా అధికారులు, సిబ్బందితో పరిచయం నిర్వహించారు. ఈ సందర్భంగా తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ తుడా ప్రతిష్టను ఇనుమడింప చేసేలా పనిచేస్తానన్నారు. తనపై ఎంతో నమ్మకంతో తుడా చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించిన సీఎం జగనన్నకు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు.

5-18 సంవత్సరాల లోపు బాల బాలికల వివరాలు ఆన్‌లైనులో నమోదు చేయాలి

- క్షేత్ర స్థాయిలో ఎంఈఓలు జిఈఆర్ ఎన్‌రోల్‌మెంటుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : క్షేత్ర స్థాయిలో 5 నుండి 18 సంవత్సరాల లోపు బాల బాలికల వివరాలు ఆన్‌లైనులో శత శాతం నమోదు చేయాలని సంబంధిత అధికారులను, జిఈఆర్ వందశాతం ఉండేలా మండల విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి పూర్తి చేయాలని కలెక్టర్ కె.వెంకటరమణా రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం స్థానిక కలెక్టర్ సమావేశ మందిరంలో విద్యా శాఖ ఆధర్వంలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంటు రేషియో సర్వే నివేదిక పై, బడి బయట పిల్లలను బడిలో చేర్పించేందుకు, విద్యార్థుల సమాచారం 100 శాతం ఆన్‌లైనులో నమోదు చేయడానికి జిల్లా విద్యా శాఖ అధికారి, మండల విద్యా శాఖ అధికారులు, జిల్లా గ్రామ వార్డు సచివాలయ అధికారి వారితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెంచే దిశగా సంబంధిత అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఇంకా బడిలో చేరని, నమోదు కాని విద్యార్థులను బడిలో చేర్పించేలా ప్రణాళికా బద్ధంగా చర్యలు చేపట్టాలన్నారు. క్షేత్రస్థాయిలో మండల విద్యాశాఖ అధికారులు అందరూ తప్పని సరిగా ప్రతిరోజు సచివాలయాలను పర్యటించి వెల్ఫేర్ అసిస్టెంట్లు, వాలంటీర్లను సమన్వయం చేసుకొని జిఈఆర్ వంద శాతం జరిగేలా చూడాలని తెలిపారు. జిఈఆర్ సర్వే పూర్తయిన తర్వాత ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు? అందులో పదవ తరగతి పాస్ అయి, ఇంటర్మీడియట్ జాయిన్ కాని పిల్లలు, పాఠశాలలో కళాశాలలో చేరిన పిల్లల వివరాలను, వలసపోయిన విద్యార్థులను గుర్తించి వారి వివరా లను సంబంధిత పాఠశాల కళాశాల యాజమాన్యాలు 100 శాతం చైల్డ్ ఇన్ఫో పోర్టల్ లో నమోదు చేయాలన్నారు. ప్రతి బడి ఈడు పిల్లవాడు బడిలో ఉండేలా అందరూ కలిసికట్టుగా పని చేయాలని సూచించారు. డిఎల్‌డీఓ మాట్లాడుతూ ప్రతి సచివాలయం పరిధిలోని వాలంటీర్లు జి ఈ ఆర్ సర్వే వంద శాతం పూర్తి అయ్యేలా చూడాలని తెలిపారు. గతంలో సర్వే పూర్తి అయిన తర్వాత ఏమైనా పొరపాట్లు ఉంటే మళ్లీ వాలంటీర్ల యాప్‌లో రీసర్వే చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. జిఈఆర్ ప్రక్రియ ను వెల్ఫేర్ అసిస్టెంట్లు బాధ్యతగా తీసుకొని పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్, డిఎల్‌డిఓ సుశీలమ్మ, నాడు- నేడు ప్లానింగ్ కోఆర్డినేటర్, రామచంద్ర రెడ్డి, సర్వ శిక్ష అభియాన్ సిఏంఓ, ఏఏంఓ సురేష్, శివ శంకరయ్య, ఉప విద్యాశాఖ అధికారులు ఆనంద రెడ్డి శివప్రకాష్, ఆల్టర్నేటర్ స్కూల్ కోఆర్డినేటర్ (ఎ ఎల్ ఎస్) శ్రీధర్, మండల విద్యాశాఖ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, ఎంఐఎస్ కోఆర్డినేటర్స్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

లోకేష్ పై రాళ్లదాడి పిరికిపంద చర్య: టీడీపీ

విశాలాంధ్ర-చంద్రగిరి: రాజ్యాంగ బద్ధంగా పాదయాత్ర కొనసాగిస్తున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబును ప్రజాస్వామ్య బద్ధంగా ఎదుర్కోలేకనే ఇలాంటి అఘాయిత్యాలకు వైసీపీ పాల్పడుతోందని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని శనివారం ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. శుక్రవారం నూజివీడులో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించిన ఆయన దాన్ని పిరికిపంద చర్యగా వర్ణించారు. ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తి చూపి హక్కు ప్రతిపక్షాలకు ఉందని, సాదరంగా స్వాగ తించాల్సిన అధికార పార్టీ ఇలాంటి రాళ్లదాడులకు తెగబడి రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం అ ప్రజాస్వామికమని వ్యాఖ్యా నించారు. నారా లోకేష్ బాబు పాదయాత్రకు వస్తున్న విశేష స్పందన చూసి ఓర్వలేకనే వైసీపీ నాయకులు అడ్డదారులు ఎంచుకొని దాడులకు తెగ పడుతున్నారని దుయ్యబట్టారు. ఈ దాడులన్నీ వైసీపీ పెద్దల కనుసన్నలలోనే జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేస్తున్న సమయంలో అప్పటి టిడిపి ప్రభుత్వం ఆయనకు అన్ని రకాల సహకరించిన విష యాన్ని వైసిపి శ్రేణులు విస్మరించడం బాధాక రమ న్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టీడిపి జెండా ఎగరవేయడం తథ్యమనే భయంతో వైసిపి ఇలాంటి చవకబారు చర్యలకు పాల్పడుతుందన్నారు. రాజ్యాంగ విలువ లను కాపా డాల్సిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా స్వా మ్యాన్ని అప హాస్యం పాలు చేయడం బాధాకరమన్నారు. నూజివీడులో లోకేష్ పై జరిగిన రాళ్లదాడి ప్రజాస్వామ్యంపై జరిగినట్టేనని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పోకడలను తెలుగు ప్రజలంతా గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో వైసీపీకి గట్టి గుణపాఠం చెబుతారని పులివర్తి నాని హెచ్చరించారు.

ట్రాక్టరు బోల్తా పడి వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ట్రాక్టరు బోల్తా పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం తొట్టంబేడు మండలం పూడి గ్రామంలో చోటు చేసుకుంది. తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర కథనం మేరకు పూడి దళితవాడకు చెందిన పెద్ద పెంచలయ్య(62) పూడి గ్రామానికే చెందిన రవినాయుడు రైతు పొలంలో పని చేయడానికి కూలీకి వెళ్లాడు. సాయంత్రం వరకు పొలంలో వ్యవసాయ పనులు చేశా డు. ఇంటికి బయలుదేరుతుండగా ట్రాక్టరును ఇంటికి తీసుకెళ్లాలని రవి నాయుడు కోరారు. దీంతో పెద్ద పెంచలయ్య ట్రాక్టరును తీసుకుని ఇంటికి వస్తుండగా ఓ పొలంలో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో పెద్ద పెంచ లయ్య అక్కడక్కడే దుర్మరణం చెందాడు. పెంచలయ్యకు డ్రైవింగ్ సక్రమం గా రాకపోవడంతోనే ఈ ప్రమాదం జరిగిందంటున్నారు. ఈ ఘటనపై తొట్టంబేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్రౌపది రథోత్సవంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ విశిష్ట సేవలు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు శనివారం ఉదయం బ్రహ్మోత్సవాల రెండో రోజు రథోత్సవలో భక్తులు ఇరువైపులా రద్దీని క్రమ బద్ధీకరిస్తూ రథానికి ముందు భక్తులను క్రమ పద్ధతిలో వెళ్లే విధంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏర్పాట్లను నిర్వహించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రథానికి ఇరువైపులా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని తోపులాట లేకుండా జరగకుండా స్కౌట్ మాస్టర్ ఏ వెంకటే శ్వ ర్లు తగు ఏర్పాట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఏఎస్‌ఓసి కోటేశ్వరరావు , జిల్లా అధికారిక వర్గం ఎం ఎం రెడ్డి, జయరాం, గైడ్ కెప్టెన్ రోజా, రేంజర్ లీడర్ భువనేశ్వరి , మల్లేశ్వరి సాయి ప్రసన్న పాల్గొన్నారు.

మాస్టర్ ప్లాన్ రోడ్లు వేగవంతానికి కృషి చేయండి: కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి నగరంలో ఏర్పాటు చేస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్లు వేగవంతానికి కృషి చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధికారులను ఆదేశించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల పనుల పురోగతి, టి.డి.ఆర్ బాండ్లు పంపిణీపై శనివారం తన ఛాంబర్ లో టౌన్ ప్లానింగ్ అధికారులు, ప్లానింగ్ సెక్రటరీలతో సమావేశమై సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరిత మాట్లాడుతూ టి.డి.ఆర్ బాండ్లు ఇంకా ఇవ్వని వారికి వెంటనే ఇచ్చే ఏర్పాట్లు చేయాలన్నారు. ఎండార్స్మెంట్ ఇచ్చిన వారిని సంప్రదించి వారిచే గిఫ్ట్ డిడ్ ఇప్పించు కోవాలన్నారు. రహదారుల అభివృద్ధికి తమ స్థలాలను ఇచ్చినటువంటి యజమానులను ఎన్ని సార్లు కలిసైనా వారి భూములను రిజిస్ట్రేషన్ చేసేలా చూడాలన్నారు. వీటికన్నా ముందు గిఫ్ట్ డీడ్ ఇచ్చిన వారికి టిడిఆర్ బాండ్లు త్వరితగతిన మనవైపు నుండి ఇప్పించేలా పూర్తి స్థాయిలో పని చేయాలన్నారు. ప్లానింగ్ విభాగంలో ఎటువంటి ఫైళ్ళు కూడా పెండింగ్ వుండరాదని చెబుతూ, పెండింగ్ ఫైళ్ళు ఏవైనా వుంటే తన దృష్టికి తీసుకు రావలన్నారు. తిరుపతి నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్ల రూపకల్పనలో అధిక ప్రాధాన్యత ప్లానింగ్ సిబ్బందిదేనని గుర్తు చేస్తూ టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది, ప్లానింగ్ సెక్రటరీలు అందరూ సమన్వయంతో కలసికట్టుగా పనిచేసి మాస్టర్ ప్లాన్ రోడ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు రెడ్డి, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, టిపిఓలు, ప్లానింగ్ సెక్రటరీలు, సుపరెంటెండెంట్లు హసీమ్, రాజశేఖర్ పాల్గొన్నారు.

రెడ్డి పోయి.. రెడ్డి వచ్చే ..

-మిన్నల్ రవి, డా.యం.ఉమేష్ రావు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : వైసిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావడానికి అహర్నిశలూ కష్టపడిన బడుగు బలహీన వర్గాల వారిని మరోసారి మోసం చేస్తూ ప్రముఖ నామినేటెడ్ పదవులలో అప్పటికే ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారి స్థానంలో రెడ్డి గార్లే వచ్చారని టీడీపీ వన్నెకుల క్షత్రియ రాష్ట్ర సాధికార సమితి సభ్యులు మిన్నల్ రవి, బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా ఉండి, ఇటీవలే పదవీకాలం పూర్తి చేసుకున్న వైవి సుబ్బారెడ్డి స్థానంలో మరో రెడ్డి నాయకుడైన కరుణాకర్ రెడ్డిని తితిదే ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా నియమించడం ద్వారా జగన్మోహన్ రెడ్డి తన సామాజిక వర్గ పక్షపాతాన్ని జాగ్రత్తగా కాపాడుకొని బిసి వర్గాల నోట్లో మట్టి కొట్టాడని మిన్నల్ రవి ఆరోపించారు.తన అధికార దాహం తీర్చుకోవడానికి యస్సీ, యస్టీ మరియు బిసి సోదరులను విచ్చలవిడిగా వాడుకున్న జగన్మోహనుడు, తన రాజకీయ అవసరాలు తీరగానే బడుగు బలహీన వర్గాలకు చెందిన నాయకులను చెత్త బుట్టలో పడేశాడని మిన్నల్ రవి ఆరోపించారు. నేడు తితిదే ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులయ్యే వారిలో కూడా అధికశాతం పారిశ్రామిక వేత్తలు, వ్యాపారవర్గాలు, క్రిమినల్ కేసులు ఉన్న వారితో నింపేసి బిసి వర్గానికి చెందిన వారికి తీవ్రమైన ద్రోహం చేసిన జగన్మోహన్ రెడ్డికి తగిన గుణపాఠం చెప్పడానికి బిసిలు సమాయత్తం అవుతున్నారని మిన్నల్ రవి హెచ్చరించారు.బిసి వెల్ఫేర్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు మాట్లాడుతూ ఇటీవల నూతనంగా భర్తీ చేయబడ్డ తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ పదవిని చెవి రెడ్డి భాస్కర్ రెడ్డి నుండి అతని తనయుడు మోహిత్ రెడ్డికి అప్పగించి జగన్మోహన్ రెడ్డి తన రెడ్డి సామాజిక వర్గ పితామహుడిగా కీర్తి గడించి చరిత్రకెక్కాడని ఎద్దేవా చేశారు. పొద్దున లేచిన దగ్గర నుండి సామాజిక న్యాయ సూత్రాలను వల్లె వేసే జగన్మోహన్ రెడ్డికి పదవులను భర్తీ చేసే సమయంలో తన సామాజిక వర్గం మాత్రమే గుర్తుకు రావడం అత్యంత దారుణమైన వ్యక్తిత్వానికి నిదర్శనంగా ఉమేష్ ఆరోపించారు.మళ్ళీ అధికారంలోకి రావాలన్న దురాశతో అక్కడక్కడా కొన్ని నామినేటెడ్ పదవులను అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాల తరువాత ఇప్పుడు యస్సీ, యస్టీ మరియు బిసి లతో భర్తీ చేస్తూ, దగాకోరు రాజకీయాలు చేసి ఓట్లు దండుకొని అధికారంలోకి రావాలని కలలు కంటున్న జగన్మోహన్ రెడ్డికి రాబోయే ఎన్నికలలో ఓటమి రుచి చూపించడానికి బడుగు బలహీన వర్గాల వారు సిద్ధంగా ఉన్నారని ఉమేష్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం తిరుపతి పార్లమెంటు నాయకులు మునిరాజా యాదవ్, బీమాల భాస్కర్ ముదిరాజ్, చిల్లకూరు మణి, వంశీకృష్ణ, సుధాకర్, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సోమశేఖర్ రెడ్డికి వైసీపీ నాయకుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర- నాయుడుపేట: తిరుపతి జిల్లా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులుగా వైసీపీ మద్దాలి సోమశేఖర్ రెడ్డికి వైసీపీ కాపు నాయకులు కుబేరుమణి, తిరుపతి పార్లమెంటు వైసిపి రైతు విభాగం కార్యదర్శి మెస్ భాస్కర్ రెడ్డిలు శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం నాయుడుపేట పట్టణంలోని మద్దాలి సోమశేఖర్ రెడ్డి నివాసంలో ఆయనను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సోమశేఖర్ రెడ్డికి మెస్ భాస్కర్ రెడ్డి లు శాలువాలు కప్పి,సన్మానించి, శు భాకాంక్షలు తెలియజేశారు. ఆయన మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి ఎమ్మెల్యే సంజీవయ్య వెంట నడిచి వైసీపీకి తన సేవలందించిన మద్దాలి సోమశేఖర్ రెడ్డిని తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు నేదరుమల రామ్ కుమార్ రెడ్డి సహకారంతో పార్టీ అధిష్టానం గుర్తించి తిరుపతి జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులుగా నియమించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం మద్దాలి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సూళ్ళూరు పేట నియోజక వర్గ శాసన సభ్యులు కిలివేటి సంజీవన్నకు ఎల్లప్పుడు విధేయు డుగా ఉంటానని సోమశేఖర్ రెడ్డి తెలిపారు.తన మీద నమ్మకం ఉంచి జిల్లా ఉపాధ్యక్షు లుగా బాధ్యతలు అప్పగించిన పార్టీకి జగనన్న కు,సంజీవన్నకు, నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని సోమశేఖర్ రెడ్డి తెలిపారు.పార్టీ బలో పేతానికి కృషిచేసి రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో సంజీవన్నను, రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించు కుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు సహాయ సహకారాలు అందించిన వైసీపీ మిత్రులకు, నాయకులకు, అభిమానులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే బియ్యపు మధు దాతృత్వం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. నిరుపేద విద్యార్థి చదువు కోసం రూ.లక్ష ఆర్థికసాయం చేశారు. ఇందుకు సంబంధించి వివరాలు పరిశీలిస్తే... శ్రీకాళహస్తి మండలం బ్రాహ్మణపల్లెకు చెందిన వి.శివకృష్ణనాయుడు ఉన్నత చదువుల కోసం త్వరలో అమెరికా వెళ్ళనున్నాడు. వారి కుటుంబ ఆర్థిక స్తోమత అంతంతమాత్రంగానే ఉండడంతో సహాయం కోసం శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డిని ఆశ్రయించారు. దీంతో ఆయన వెంటనే స్పందించారు. శివకృష్ణ నాయుడు చదువు కోసం రూ.లక్ష అందజేశారు. భవిష్యత్తులో చదువుకు ఇంకేమన్నా సహాయం కావాలన్నా నేరుగా తనకు తెలియజేయవలసిందిగా తెలిపారు. ఇందుకు శివకృష్ణ నాయుడు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రత్నంరెడ్డి, స్వర్ణ మూర్తి, హరి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

ఎంజీఎంలో పేదవాడికి సైతం వైద్యం

-బియ్యపు పవిత్రా రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సామాన్యులకు సైతం వైద్యం అందుబాటులో ఉందని తూర్పు మండలాల ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె బియ్యపు పవిత్రారెడ్డి సూచించారు. ఎంజీఎం సంస్థల చైర్మన్ గుడ్లూరు మల్లి ఖార్జున నాయుడు జన్మదినం పురస్కరించుకుని ఎంజీఎం ఆసుపత్రిలో శనివారం మెగా రక్తదాన శిబిరంను ప్రారంభించారు. ముఖ్య అతిథిగా హాజరైన పవిత్రారెడ్డి మాట్లాడుతూ భావితరాలను దృష్టిలో పెట్టుకుని ఎంజీఎం ఆసుపత్రి నిర్మాణం జరిగిందన్నారు. ఆసుపత్రి భవనం కార్పొరేట్ స్థాయిలో ఉందని భావించి చాలామంది ఇక్కడ వైద్యం పొందేందుకు సంకోచిస్తున్నారని... కానీ ఇక్కడ పేదలు సైతం వైద్యం పొందే అవకాశం ఉందన్నారు. మల్లిఖార్జున నాయుడు జన్మదినాన రూ.40 వేలు విలువ చేసే ఫ్యామిలీ, సింగిల్ హెల్త్ కార్డులను రూ. 2499, రూ.999కే అందజేయడం శుభపరిణామమన్నారు. హెల్త్ కార్డుల ఫలితంగా ఉచితంగా మాస్టర్ హెల్త్ చెకప్ లు, మందులు, ల్యాబ్ పరీక్షలపై రాయితీలు పొందచ్చని సూచించారు. ఏడాదికి ఒక్కసారి లభించే హెల్త్ కార్డుల సర్వీసును ప్రజలు సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా జీవించాలని సూచించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించగా వందమంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం సంస్థల డైరెక్టర్ గుడ్లూరు మయూర్, గుడ్లూరు ఐశ్వర్య లక్ష్మి, ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ వివేక్ చైతన్య పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణం లోని జనసేన కార్యాలయంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి గూడూరు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో వెంకటగిరి నియోజకవర్గ పరిధిలోని జనసైనికుల, క్రియాశీలక సభ్యత్వ నమోద కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని డక్కిలి, బాలయ్య పల్లి, రాపూరు, సైదాపురం, కలువాయి మండలాలకు చెందిన జనసైనికులు పాల్గొన్నారు. పాల్గొన్న జనసైనికులకు వారికి సంబంధించిన సభ్యత్వం నమోదు కిట్లతో పాటు గుర్తింపు కార్డులను అందించారు. నియోజకవర్గ పరిధిలో క్రియాశీలకంగా వ్యవహరించి పార్టీ అభివృద్ధి ధ్యేయంగా మెరుగైన సభ్యత్వాలు నమోదు జన సైనికులకు సన్మానించి అభినందనలు తెలిపారు. గూడూరు వెంకటేశ్వర్లు ఈ కార్యక్ర మంలో పట్టణ అధ్యక్షులు రామారావు అనిల్, జిల్లా కార్యదర్శి చాముండి రాధమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి సురయపాలెం శేఖర్, పృథ్వి రిజ్వాన్ భాషా పాల్గొన్నారు.

విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ తులసి విశ్వనాథ్ కు మదర్ థెరీసా సేవా పురస్కార్

విశాలాంధ్ర - తిరుపతి: తిరుపతి విశ్వం విద్యా సంస్థల కరస్పాండెంట్ ఎస్.తులసి విశ్వనాథ్ రెడ్డికి మదర్ థెరీసా జన్మదినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ మనం ఫౌండేషన్ వారు మదర్ థెరీసా సేవా పురస్కార్ అవార్డ్ -2023 పురస్కారానికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా మనం ఫౌండేషన్ చైర్మన్ మాట్లాడుతూ విద్యా , సేవ రంగంలో తులసి కృషి చేస్తూ, ఆదర్శంగా నిలుస్తున్న ఆమె ప్రతిభకు గుర్తింపుగా ఈ అవార్డ్ కు ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విశ్వం విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎస్.విశ్వ నాథ్ రెడ్డి , స్కూల్ ఉపాధ్యాయ బృందం తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా వరలక్ష్మి పూజలు

విశాలాంధ్ర - నారాయణవనం: శ్రావణ మాసంలో నిర్వహించే వరలక్ష్మీ వ్రతం పండుగ సందర్భంగా నారాయణవనం మండలం, వెత్తల తడుకు పంచాయతీ, చిరంజీవి యానాద కాలనీ చెంచమ్మ ఆలయంలో రెండు రోజులుగా వరలక్ష్మి వ్రతం పూజలు అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నిత్య పూజా కార్యక్రమాలను అనంతరం చెంచమ్మ అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. తర్వాత వివిధ పుష్పాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. 12 గంటలకు అన్నదానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు మంగళ వాయిద్యాలు వేద మంత్రాలు నడుమ శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారికి అంగరంగ వైభవంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. అనంతరం వరలక్ష్మీ వ్రతం ఆచరించి ఆలయ నిర్వాహకులు పలు రకాల నైవేద్యాలతోపాటు పసుపు, కుంకుమ, గాజుల తో పాటు పండ్లు పూలు మహిళలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి సెర్ప్ ఉద్యోగుల అభినందనలు

విశాలాంధ్ర - తిరుపతి : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ సంస్థలో వివిధ స్థాయిలలో పనిచేస్తున్న 4,569 మంది ఉద్యోగులకు మూల వేతనంపై 23శాతం పెంపుదల చేస్తూ జీవో నెంబర్ 64 ను విడుదల చేసిన సందర్భంగా , తిరుపతి జిల్లా డిఆర్డిఏ ఐకెపి, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ.డి జ్యోతి ఆధ్వర్యంలో సెర్ప్ ఉద్యోగులు అందరూ తిరుపతి లోని విద్యుత్ మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రులను కలిసి నేటి శనివారం సాయంత్రం సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డికి, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి, డిప్యూటీ సి.ఎం కె. నారాయణ స్వామికి అభినందనలు తెలిపారు. కేక్ కట్ చేసి అభినందనలు తెలిపారు. సెర్ప్ ఉద్యోగులు స్వీట్స్ పంచుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సి.ఎం, మంత్రులకు ఏపీ సెర్ప్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షులు టి. ధనంజయ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెర్ప్ ఉద్యోగుల కష్టాన్ని గుర్తించి మూలవేతనం పై 23 శాతం పెంచి పిఆర్ సి మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, చిత్తూరు జిల్లా సెర్ప్ నాయకులు పి. ప్రభావతి, మాధవి, గంగయ్య, దీనిష్ రెడ్డి, గురునాధ రెడ్డి, రూతు, సింగన్న, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- పెళ్లకూరు: మండలంలోని తాళ్వా యిపాడు గ్రామ సచివా లయం లో శనివారం నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జ్ సంయుక్త ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సంయుక్త మాట్లాడుచూ ప్రజలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, ప్రామిసరీ నోటు ఎలా రాయాలి? దాని విధి విధానం రాసేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఉన్న చట్టాలను తెలుసుకొని న్యాయం జరిగే విధంగా ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి? పలు రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెళ్ళకూరు మండల ఇన్‌చార్జి ఎస్ఐ శ్రీకాంత్, లాయర్లు సోమశేఖర్, కుమార్, చెంచు కృష్ణయ్య, పార్థసారధి రెడ్డి, గ్రామ సర్పంచ్ భర్త వీరకుమార్, మరి కొంతమంది లాయర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీ బాలాజీ పరస్పర సహాయక జిల్లా కో- ఆపరేటివ్

మోటార్ ట్రాన్స్‌పోర్ట్ సొసైటీ, తిరుపతి

19-3-23 జె, తిరుచానూరు రోడ్డు, తిరుపతి.

మహాజన సభ నోటీసు

మెంబరు మహాశయులకు విజ్ఞప్తి

శ్రీ బాలాజీ పరస్పర సహాయక జిల్లా కో- ఆపరేటివ్ మోటార్ ట్రాన్స్‌పోర్ట్ సొసైటీ వార్షిక సర్వసభ్య సమావేశం 26-09-2023 మంగళవారం ఉదయం 10 గంటలకు పుత్తూరు పున్నమి హోటల్ ఎదురుగా వున్న కార్తీక్ ఫంక్షన్ హాలులో జరుగును. కావున సభ్యులు అందరూ సకాలంలో హాజరు కావాలని తెలియ జేస్తున్నాము.

అభినందనలతో

తిరుపతి,
తేదీ 25-08-2023

బి. తులసేంద్ర
అధ్యక్షులు
బి. ఇ. శివకుమార్
కార్యదర్శి